ప్రజాశక్తి

ఆదివారం 21 మే 2023

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

నేడు ఎల్ఐసి ఏజెంట్స్ జోనల్ మహాసభ

◆ 22, 23 తేదీల్లో అఖిల భారత మహాసభ
◆ ముఖ్య అతిథిగా హాజరుకానున్న సిఐటియు జాతీయ అధ్యక్షులు హేమలత
◆ వివరాలు వెల్లడించిన నేతలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఎఓఐ) ఐదో జోనల్ మహాసభ ఆదివారం విశాఖ నగరంలోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగనుందని, అలాగే ఈ నెల 22, 23 తేదీల్లో ఆరో అఖిలభారత మహాసభలు కూడా విశాఖ నగరంలోనే జరుగుతాయని ఎల్ఐసిఎఓఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ దిలీప్, జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు మంజునాథ, నరసింహారావు, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, టాగూర్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ తెలిపారు. జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ మహాసభల సందర్భంగా ఈ నెల 22న ఉదయం 11 గంటలకు ఎల్ఐసి ప్రధాన కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగ సభ జరుగుతాయన్నారు. ఈ సభలలో సిఐటియు అఖిల భారత అధ్యక్షులు డాక్టర్ కె.హేమలత, కార్యదర్శి ఉమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మహాసభ వివరాలు వెల్లడిస్తున్న నాయకులు డాక్టర్ దిలీప్ తదితరులు

సిహెచ్.నర్సింగరావు తదితరులు పాల్గొంటారన్నారు. ఎల్ఐసిఎఓఐ ఉపాధ్యక్షులు ఎల్.మంజునాథ్ ఈ సభకు అధ్యక్షత వహిస్తారన్నారు. సభకు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు స్వాగతం పలుకుతారని, డాక్టర్ హేమలత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. సాయంత్రం 5.30 గంటలకు మహిళా సదస్సు ఉంటుందన్నారు. సదస్సులో 150 మందికిపైగా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 2.45 గంటలకు జరిగే ప్రతినిధుల సభలో భారతదేశం నలుమూలల నుంచి లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న 500 మంది ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ సదస్సులో మిగతా 2లో..

యువతి దారుణ హత్య

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

శనివారం ఉదయం విశాఖ నగరంలోని బీచ్ రోడ్డులో యువతిని ప్రియుడు దారుణంగా హత్యచేశాడు. అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నాడు. కేసు వివరాలను విశాఖ నగర డిసిపి - 1 (లా అండ్ ఆర్డర్) విద్యాసాగర్ నాయుడు సాయంత్రం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆయన కథనం మేరకు విజయనగరం జిల్లా కొత్తవలస ప్రాంతానికి చెందిన శ్రావణి నగరంలోని

శ్రావణి (ఫైల్‌ఫొటో)

జగదాంబ సెంటర్ ప్రాంతంలోని ఓ బట్టల దుకాణంలో పనిచేస్తూ అక్కడే ఒక రూమ్ అద్దెకు తీసుకొని ఉంటోంది. ఆమెకు గతంలో వివాహం జరిగింది. భర్త నుంచి విడిపోయి రెండేళ్లుగా ఒంటరిగానే ఉంటోంది. గాజువాక ప్రాంతానికి చెందిన పెరంబుర్ గోపాల్ పాత పరిచయంతో ఆమెకు దగ్గరయ్యాడు. ఆరు నెలలుగా సన్నిహితంగా ఉంటున్నాడు. అదే సమయంలో గోపాల్ స్నేహితుడు వెంకటేష్‌తోనూ ఆమె సన్నిహితంగా ఉంటోంది. శుక్రవారం అర్ధరాత్రి సుమారు ఒంటిగంట ప్రాంతంలో నోవాటెల్ సమీపంలో నిర్మాణం మిగతా 2లో..

ఆక్షన్ హాలు మినహా..

అన్ని డిమాండ్లకూ అంగీకారం

కొలిక్కివచ్చిన 'ఫిషింగ్ హార్బర్' వ్యవహారం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఫిషింగ్ హార్బర్‌లో కొద్ది రోజులుగా మత్స్యకార సంఘాలు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్‌లో ఫిషింగ్ హార్బర్‌లోని 25 మత్స్యకారుల, బోటు యజమానుల, ఇతర సంఘాల నాయకుల సమక్షంలో నిర్వహించిన సమావేశం ఫలవంతమైంది. సంఘాలు కోరుతున్న ఆక్షన్ హాల్ సమస్య మినహా మిగిలిన అన్ని సమస్యలనూ పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన అధికారుల సమావేశం అంగీకరించింది. ఎపి మిగతా 2లో..

శ్మశానవాటిక నిధులు స్వాహాపై నిలదీత

▶ వార్త 6లో..

ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

▶ వార్త 4లో..

పాలిసెట్‌లో పలువురికి ర్యాంకులు

▶ వార్త 4లో..

బాబు పర్యటనతో రాజకీయ కాక !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'రాజకీయాలు క్రమబద్ధంగా సంస్థాగతం చేసిన విద్వేషాలు' అంటూ హెన్రీ బ్రూక్స్ ఆడమ్స్ అనే అమెరికన్ చరిత్రకారుడు అన్న మాటలు నిజం చేసేలా ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన వ్యవహారం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఈ నెల 17న విశాఖ జిల్లా పెందుర్తిలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యటన, ఆ సందర్భంగా ఆయన నోట నుంచి వచ్చిన ఆవేశకావేశ ప్రసంగాలనంతరం అధికార వైసిపి నేతల్లోనూ రాజకీయ కాక మొదలైంది. బాబు తన ప్రసంగంలో ప్రజానీకాన్ని భావోద్వేగాలకు లోనుచేసేలా పలు ఘటనలను ఉటంకించారు. కరోనా టైంలో మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను రోడ్డుపై జగన్ ప్రభుత్వం హింసించిందని, తానుండే ప్రజావేదికను కూల్చడం లాంటి ఘటనలను ఉటంకిస్తూ తద్వారా సానుభూతిని పొందే ప్రయత్నం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పంచగ్రామాల సమస్యలు... తన హయాంలోనే అటకెక్కించిన బాబు ఆ పాపం జగన్‌దేనంటూ ఆరోపణలు చేయడం విశేషం.

వైసిపి ఇళ్ల స్థలాలపై బాబు సంచలన వ్యాఖ్యలు

పేదల ఇళ్లకు 'సెంటు స్థలం వైసిపి ఇచ్చిందని, చనిపోతే శవాన్ని పాతిపెట్టడం లేదా కాల్చడానికి సైతం ఇది పనికిరాదు' అంటూ బాబు చేసిన వ్యాఖ్యలు వైసిపిలో కలకలం రేపాయి. మరోవైపు ఉత్తరాంధ్ర అంతటా బాబు యాత్ర.. హాజరైన జనాలతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. ఇటీవల ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించిన తర్వాత తొలిసారి బాబు ఈ ప్రాంత పర్యటనకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా ఆ పార్టీలో రాజకీయ కదలిక గ్రామస్థాయి నుంచీ మొదలైంది.

బాబు ఉపన్యాసం పాత చింతకాయ పచ్చడే

బాబు తన ప్రసంగాల్లో ఇటీవల కాలంలో దాడి పెంచడం మిగతా 2లో..

సిపిఎం నేత సత్తిబాబు ఇకలేరు

◆ గుండెపోటుతో హఠాన్మరణం ◆ పలువురు సంతాపం ◆ నేడు అంత్యక్రియలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, నర్సీపట్నం టౌన్

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దుంపలపూడి సత్యనారాయణ (డి.సత్తిబాబు) శనివారం ఉదయం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఆయన మృతితో నర్సీపట్నం కార్మికలోకం మూగబోయింది. రోజు వారీ దినచర్యలో భాగంగా శనివారం ఉదయం ముఠా కార్మికులను కలిసి, అనంతరం ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశానికి వెళ్లి అక్కడి కూలీల సమస్యలను సత్తిబాబు అడిగి తెలుసుకున్నారు. ఆ సమయంలోనే ఆయన గుండెల్లో కొద్దిపాటి నొప్పి రావడంతో ఇంటికొచ్చారు. కొద్దిసేపటికే స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పార్టీ కార్యకర్త సహకారంతో

సత్తిబాబు పార్థివదేహం వద్ద నివాళ్లర్పిస్తున్న సిపిఎం నాయకులు

సత్తిబాబు (ఫైల్‌ఫొటో)

పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లారు. వైద్యం జరుగుతుండగా పరిస్థితి విషమించడంతో వెంటనే ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యం జరుగుతుండగానే గుండెపోటుతో మృతిచెందారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. సత్తిబాబుకు భార్య శారద, కుమారులు అమర్ బాబు, మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి..

నేడు ఎల్ఐసి ఏజెంట్స్ జోనల్ మహాసభ

నేటి దేశ ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ విధానాలు, ఎల్ఐసి పెట్టుబడి ప్రణాళికలపై చర్చ జరుగుతుందన్నారు. అందులో ఎల్ఐసి వాటాల విక్రయంపై కూడా చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగాన్ని, బ్యాంకులను రక్షించడంతోపాటు ఎల్ఐసిని రక్షించే కార్యక్రమాలు రూపొందిస్తారన్నారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమానికి తమ యూనియన్ సంఘీభావం తెలియజేస్తుందన్నారు. సభలను జయప్రదం చేయాలని కోరారు.

సిపిఎం నేత సత్తిబాబు ఇకలేరు

అజయ్ బాబు ఉన్నారు.

ఉద్యమ ప్రస్థానమిలా..

గొలుగొండ మండలం, నాగాపురంలో తల్లిదండ్రులు లచ్చారావు, అమ్మన్నతల్లికి 1960 ఏప్రిల్ 10న సత్తిబాబు జన్మించారు. పదో తరగతి వరకు చదువుకున్నారు. సిపిఐ నాయకులు మేకా సూరిబాబు, తండ్రి లచ్చారావు ప్రోత్సాహంతో తన 16వ ఏట నుంచి ప్రజా సమస్యలపై పనిచేయడం ఆరంభించారు. సిపిఐ నాయకులు మేకా సూరిబాబు రెండో కుమార్తె శారదను సత్తిబాబు పెళ్లి చేసుకున్నారు. తొలుత ఎఐవైఎఫ్‌లో వుంటూ గొలుగొండ మండలంలో గిరిజన సమస్యలపై పనిచేశారు. 1992లో సిపిఎంలో చేరిన ఆయన ఉద్యమ అవసరాల రీత్యా నర్సీపట్నం వచ్చారు. నర్సీపట్నంలో మున్సిపల్ వర్కర్లు, కాఫీ పిక్కల కార్మికులు, షాపు ఎంప్లాయీస్, పసుపు కార్మికులు, ముఠా వర్కర్ల సమస్యలపై పనిచేశారు. అసంఘటితరంగ కార్మిక సంఘాల నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. నర్సీపట్నం డివిజన్ సిఐటియు ప్రధాన కార్యదర్శిగా కొంతకాలం పనిచేశారు. ప్రస్తుతం సంఘం డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతల్లో వున్నారు. ఆయన గొలుగొండలో పార్టీ విస్తరణకు పనిచేశారు. ఉద్యమ నిర్మాణంలో కీలకంగా వ్యవహరించారు. గొలుగొండ, మాకవరపాలెం, కోటవురట్ల, రోలుగుంట, నాతవరం మండలాల్లో పార్టీ, కార్మిక సంఘాల విస్తరణకు కృషి చేశారు. మైదాన ప్రాంత గిరిజనులకు పట్టాల మంజూరు కోసం జరిగిన పోరాటంలో చురుగ్గ వ్యవహరించారు. ఓలం జీడి పిక్కల పరిశ్రమ కార్మికుల సమస్యలపై రెండు నెలలు జరిగిన సమ్మెకు నాయకత్వం వహించారు. అన్‌రాక్ బాక్సైట్ నిర్వాసితుల సమస్యలపై నిర్వహించిన పోరాటంలో సిఐటియు అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావుతో కలిసి ఏడు రోజులపాటు నర్సీపట్నం సబ్ జైల్లో ఉన్నారు. సత్తిబాబు అంత్యక్రియలు ఆదివారం ఉదయం 10 గంటలకు నర్సీపట్నంలో జరగనున్నాయి.

పలువురు నివాళి

సిపిఎం అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా కార్యదర్శులు కె.లోకనాథం, ఎం.జగ్గునాయుడు, జివిఎంసి 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకరరావులు సత్తిబాబు పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్తిబాబు మృతికి జెవివి రాష్ట్ర నాయకులు త్రిమూర్తులురెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, సిఐటియు నాయకులు ఈశ్వరరావు, సత్యనారాయణ, చిరంజీవి, టిడిపి నాయకులు యర్రా పాత్రుడు, కాంగ్రెస్ నాయకులు సుబ్బన్న, సిపిఐ నాయకులు ఎల్వి.రమణ, గురుబాబు రామునాయుడు, బిఎస్‌పి నాయకులు నాగరాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసన్న, ఐద్వా నాయకులు సూర్యప్రభ, ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు నానాజీ, మున్సిపాలిటీ కార్మికులు, కాఫీ వర్కర్లు నివాళ్లర్పించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, ఎపి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ, ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెఎం.శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వి.కుమార్, రైతు సంఘం నాయకులు జి.నాయనబాబు వేర్వేరు ప్రకటనల్లో సంతాపం తెలిపారు.

బాబు పర్యటనతో రాజకీయ కాక !

అందరికీ తెలిసిందే. ఆవేశం, ఆగ్రహంతో కూడిన ప్రసంగాలకు ప్రాధాన్యమిస్తూ పెద్ద పెద్ద కేకలు పెడుతూ కొత్త తరహాలో గొంతెత్తి సభల్లో ప్రసంగించడం కనిపిస్తోంది. విశాఖ వచ్చిన ప్రతిసారీ హుదూద్ గురించి ప్రస్తావించడం కొనసాగుతూనే ఉంది. 10 రోజులు ఇక్కడే వున్నందుకు ప్రజలకు అన్ని వసతులూ కల్పించినాక విశాఖ నుంచి వెళ్లానంటూ పదేపదే చెప్పుకోవడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇదేమైనా ఘన కార్యమా ? అంటూ ప్రశ్నించేవారూ లేకపోలేదు.

కేంద్రాన్ని ప్రసన్నం చేసుకునే రీతిలో ప్రసంగం

ఇటీవలే చంద్రబాబు ఒక పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేశ ప్రధాని నరేంద్రమోడీ విజన్ మంచిదేనని, తనకూ ఆమోదయోగ్యమేనంటూ బాబు వెల్లడించిన తర్వాత వామపక్షాలు, అభ్యుదయవాదులు సహా పలువురు ఆ వ్యాఖ్యానాన్ని తప్పుపట్టిన విషయం తెలిసిందే. తాజాగా పెందుర్తిలోనూ కేంద్రాన్ని ప్రసన్నం చేసుకోడానికే బాబు మొగ్గుచూపారు. నిత్యావసర సరుకుల ధరలన్నీ పెరిగిపోతున్నాయని, ప్రజలకు బాదుడే బాదుడు.. జగన్ పాలనలో అంటూనే.. దీనికి కేంద్రాన్ని నిందించడం తగదని వైసిపి వాళ్లు కేంద్రంపై నెపం మోపుతున్నారని చెబుతూ బిజెపి సర్కారుకు బాబు సాగిలపడ్డారు. విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడైన చంద్రబాబు ప్రైవేట్ విద్యుత్ సంస్థలతో నాడు ఒప్పందాలకు దిగి, విద్యుత్ ఛార్జీలు భారీగా పెరుగుదలకు శ్రీకారం చుట్టిన ఆయన పెందుర్తి సభలో మాట్లాడుతూ తన హయాంలో ఎప్పుడూ విద్యుత్ సమస్యలు రాలేదని, ఛార్జీలు పెంచలేదని, జగన్ పాలన అంతా ఛార్జీలమయం అంటూ ఏకరువు పెట్టడం విశేషం.

యువతి దారుణ హత్య

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతున్న ఓ భవనం వద్దకు ముగ్గురూ చేరుకున్నారు. అక్కడ వెంకటేష్‌ను వేచి ఉండమని చెప్పి గోపాల్, శ్రావణిలు కొంత దూరం వెళ్లారు. అక్కడ చాలా సేపు మాట్లాడుకున్న అనంతరం ఘర్షణ జరిగింది. మాటా మాటా పెరిగిన క్రమంలో గోపాల్ ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఈ సంఘటనలో ఇప్పటికే శ్రావణి మొబైల్ పరిశీలించామని, ఆమె ఇరువురితోనూ సన్నిహితంగా ఉండడం వల్లే గోపాల్ ఈ హత్యకు పాల్పడ్డాడని డిసిపి విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

అన్ని డిమాండ్లకూ అంగీకారం

(మొదటి పేజీ తరువాయి..)

మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం చొరవతో 25 సంఘాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అయితే చర్చ సందర్భంలో మూడు ప్రధాన సంఘాలు ఉంటే చాలని, మిగిలిన సంఘాలు అవసరం లేదని ఫిషరీస్ జెడి విజయ చెప్పడంతో సమావేశానికి హాజరైన సంఘాలన్నీ బయటకు వచ్చేశాయి. దీంతో అధికారులు సంఘాలన్నింటినీ చర్చలకు ఆహ్వానించారు. సోమవారానికి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్‌కు చెందిన ఒక్క అంగుళం భూమినీ ఇచ్చేది లేదని, భూమిని తీసుకుంటే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. సమావేశంలో వాసుపల్లి జానకిరామ్, ఎపి మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్రి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

LOST CERTIFICATES

I, **VANGALAPUDI ASHA KUMARI** (Aadhaar No. 7106 4518 6346), aged 32 years D/o. Govinda Rao Residing at D.No. 3-59/1, TPM Colony, Gopala patnam, Visakhapatnam-27. hereby state that I have lost my10th Class Certificate and Original Marklist issued by West Bangal Board Council 2008.

I Lost My Certificates when i was Traveling by Auto from Port A.O.B. to Union Bank of India, Port Branch, Visakhapatnam on 02-05-2023. nobody found may inform phone **7989688572** and return to above address.

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ ఫ్యామిలీ జడ్జి గారి కోర్టులో విజయవాడ
FCOP No. 276 / 2022

బిట్విన్:
ఐకం గోవిందరావు ... పిటీషనర్
మరియు:
ఐకం వాణి ... రెస్పాండెంట్
టు:
రెస్పాండెంట్:
ఐకం వాణి, భర్త గోవిందరావు, హిందువు, వయస్సు 33 సం॥లు, కేరాఫ్ : జె.మల్లేశ్వరరావు, ఫ్లాట్‌నెం. టి.ఎఫ్-1, 4వ ఫ్లోర్, శ్రీసాయి సహస్ర అపార్టుమెంటు, సందిపాని నగర్, యెండాడ, విశాఖపట్నం-530045

పై నెంబరు పిటీషన్ నందు పిటీషనర్ మిమ్ములను రెస్పాండెంట్‌గా చూపుతూ కాపురానికి రమ్మని కోరుతూ పిటీషన్ దాఖలు చేసియున్నారు. అయితే సదరు దావానందు మీ హాజరు నిమిత్తం మీకు ఎన్ని పర్యాయాలు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ పూర్వకముగా తీసుకొనక కాలాయాపన చేయు చున్నందున, శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఇవ్వడం జరిగినది. కావున మీరు **తేది:27-06-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి యెదట మీరు స్వయంగా గాని, మీ అడ్వకేటు గారి ద్వారా గాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలియజేసుకొనవలసియున్నది. లేనిచో మీ పరోక్షమున పై పిటీషన్‌ను తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది.

మల్లెపూడి శ్యామ్‌బాబు
బూదాల సూర్యప్రకాశరావు
న్యాయవాదులు, గవర్నర్‌పేట, విజయవాడ
సెల్: 98496 95243

IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
M.V.O.P NO 138/22

Between: ఎర్రంశెట్టి రమణమ్మ
--పిటీషనర్
And: కేతాది వెంకటేష్ మరియు ఇతరులు
--రెస్పాండెంట్స్

Notice to Respondent No.2:
ఎన్ని సురేష్ కుమార్, S/o శ్రీనివాస రావు, డోర్ నెంబర్ 45-60/58-2, రామచంద్ర నగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం.

పైన తెలిపిన కేసులో మీకు అనగా రెస్పాండెంట్ నెంబర్ -2 కి అనేక పర్యాయములు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము పై నెంబర్ కేసు **తే 26-05-2023**దిన వాయిదా వున్నది. కావున మీరు **తే 26-05-2023 దిన ఉదయం గం, 10-30ని॥** లకు మీరు ప్రత్యక్షముగా కాని లేదా మీ యొక్క వకీలు గారి ద్వారా కానీ పై కోర్ట్ వారి ఎదుట హాజరు అయి మీ యొక్క అక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై నెంబర్ కేసు లో మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

G. YELLA RAO
Advocate for the petitioner,
Vizianagaram, Cell:94911 29188.

IN THE HONOURABLE COUR OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM.
I.A.No 853/2015 in O.S.No 71/2014.

Between:
Smt Makena Ramalaxmi....Petitioner / Plaintiff.
And:
1. Smt Senamneti Aruna.
2. Sri Senamneti Narayana Patrudu @Nareen.
3. Smt Pilla Himabindu.
4. Sri Senamneti Mallayyaswamy Patrudu.
5. Smt Senamneti Anuradha.
6. Smt Pilla Satya Lavanya.
7. Senamneti Soujanya.
8. Senamneti Sri Kanya.
9. Senamneti Jagadish Babu.
10. Smt Pilla Venkata Ramanamma.
11. Makena Varalakshmi.
12. Vinnakota Gunnalakshmi.
......Respondents/Defendants.
13. Senamneti Rama Devi.
14. Baayana Sri Satya
15. Kum Senamneti Surya Bharani.
16. Kum senamneti Sai Lakshmi Sirisha.
.....Respondents/Defendants.

THE 13th PROPOSED DEFENDANT
Senamneti Rama Devi W/o Late Mallyaswamy Patrudu, Hindu, aged about 50 Years, Resident of Sri lakshmi Nilayam Apartment, House No 58-18-15/2, Near N.S.t.L.Ravindra Bharathi School, NAD, Kotha Road, Visakhapatnam.

Please take notice that the above named Petitioner / plaintiff filed the above I.A. to implead the proposed 13th to 16th defendants as 13th to 16th defendants in the above suit as legal heirs of the deceased 4th defendant, who died during the pendency of the above suit. The said Petition stands posted on **15th day of June 2023 at 10.30 A.M.** for your appearance. On that date you to appear in person or through an advocate before the said Honourable Court at 10.30 A.M., failing which the matter will be heard and determined in your absence as exparte as per law.

BODDU SATYANARAYANA,
BODDU KARTHIK,
ADVOCATES, VIZIANAGARAM.
Phone: 9492019394.
08922-222646.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
O.S.No. 152 / 2021

Between:
Vanapalli Chinna Rao ...Plaintiff
And:
The District Collector,
Visakhapatnam and 7 others
...Defendants
To,
D-7: **Vanapalli Gayatri Devi,**
D/o. Late Nageswararao, Hindu, aged 29 years, R/o. D.No.8-57-150 Adarshnagar, Golla Veedhi, Thagarapuvalasa, Bheemunipatnam Mandal Visakhapatnam District at Present Residing at C/o. Venkataramana Ply Wood & Hardwear, Sri Sai Durga Towers, # 12-22/18, Shivashakthi Nagar Road, Kommadi Junction, Madhurawada, Visakhapatnam-48.
D-8: **Vanapalli Lavanya,**
D/o. Late Nageswara Rao, Hindu, aged about 37 years, Rest do

NOTICE

The Plaintiff filed the suit against defendants and the matter is posted to **25-07-2023** for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at **10-30 A.M.** if you both fail to appear either in person or through advocte the matter will be decided by the Hon'ble Court.

By Order of the Hon'ble Court on 09-05-2023
M.V.RAMANA
N.RAVIKUMAR, Advocates
Bheemunipatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A. 329/2021 in O.S.No. 152/2021

Between:
Vanapalli Chinna Rao
...Petitioner / Plaintiff
And:
The District Collector,
Visakhapatnam and 7 others
...Respondents / Defendants
To,
R-7: **Vanapalli Gayatri Devi,**
D/o. Late Nageswararao, Hindu, aged 29 years, R/o. D.No.8-57-150 Adarshnagar, Golla Veedhi, Thagarapuvalasa, Bheemunipatnam Mandal Visakhapatnam District at Present Residing at C/o. Venkataramana Ply Wood & Hardwear, Sri Sai Durga Towers, # 12-22/18, Shivashakthi Nagar Road, Kommadi Junction,Madhurawada, Visakhapatnam-48.
R-8: **Vanapalli Lavanya,**
D/o. Late Nageswara Rao, Hindu, aged about 37 years, Rest do

NOTICE

The Plaintiff filed the suit against defendants and the matter is posted to **25-07-2023** for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at **10-30 A.M.** if you both fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble Court.

By Order of the Hon'ble Court on 09-05-2023
M.V.RAMANA
N.RAVIKUMAR, Advocates
Bheemunipatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
I.A. 328/2021 in O.S.No. 152/2021

Between:
Vanapalli Chinna Rao
...Petitioner / Plaintiff
And:
The District Collector,
Visakhapatnam and 7 others
...Respondents / Defendants
To,
R-7: **Vanapalli Gayatri Devi,**
D/o. Late Nageswararao, Hindu, aged 29 years, R/o. D.No.8-57-150 Adarshnagar, Golla Veedhi, Thagarapuvalasa, Bheemunipatnam Mandal Visakhapatnam District at Present Residing at C/o. Venkataramana Ply Wood & Hardwear, Sri Sai Durga Towers, # 12-22/18, Shivashakthi Nagar Road, Kommadi Junction,Madhurawada, Visakhapatnam-48.
R-8: **Vanapalli Lavanya,**
D/o. Late Nageswara Rao, Hindu, aged about 37 years, Rest do

NOTICE

The Plaintiff filed the suit against defendants and the matter is posted to **25-07-2023** for your appearance hence please take notice and appear before the Hon'ble Principal Junior Civil Judge's Court, Bheemunipatnam at **10-30 A.M.** if you both fail to appear either in person or through advocate the matter will be decided by the Hon'ble Court.

By Order of the Hon'ble Court on 09-05-2023
M.V.RAMANA
N.RAVIKUMAR, Advocates
Bheemunipatnam.

IN THE HON'BLE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.200/2020

Between:
BANK OF INDIA,
NAD Kotha Road Branch,
Visakhapatnam, Rep. by its Chief Manager ...Plaintiff
And:
Mrs. Terapalli Gowthami Parvathi
...Defendant

SUMMONS

To,
The Defendant :
Mrs. Terapalli Gowthami Parvathi, W/o. Chanti Babu, Hindu, aged about 39 years, R/at D.No.2-133, Telakalaveedhi, Near Ramalayam, Old Pendurthi, Visakhapatnam-531173.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **22-06-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **22-06-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
W.V.B. RAMALINGAM
Advocate, Visakhapatnam
Cell: 98485 22042

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
I.A.685/2016 in O.S.1444/2016

Between:
Pinnama Raju China Suryanarayana Raju @ Chitti Babu (Rep. by G.P.A. Holder Jampana Konda Raju
...Petitioner/Plaintiff
And:
Buddapu Vidya Sagar & others
...Respondents/Defendants

NOTICE

To,
R-6: **Dikkula Namratha,**
D/o. Lakshmana Rao, D/o. Jansi Lakshmi (3rd Defendant) Hindu, R/at F3 Beach Garden Apartments, Opp: Century Club, Visakhapatnam.
R-7: **Dikkula Nishanth,**
S/o. Lakshmana Rao, S/o. Jansi Lakshmi (3rd Defendant) Hindu, R/at F3 Beach Garden Apartments, Opp: Century Club, Visakhapatnam.

Please take notice that the above named petition/plaintiff has instituted the above I.A. against both of you and the matter stands posted to **20-06-2023** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-06-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. SUNITHA,
Advocate, Visakhapatnam.
Cell: 8309503476.

IN THE HON'BLE COURT OF THE I ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.1444/2016

Between:
Pinnama Raju China Suryanarayana Raju @ Chitti Babu (Rep. by G.P.A. Holder Jampana Konda Raju ...Plaintiff
And:
Buddapu Vidya Sagar & others
...Defendants

SUMMONS

To,
D-6: **Dikkula Namratha,**
D/o. Lakshmana Rao, D/o. Jansi Lakshmi (3rd Defendant) Hindu, R/at F3 Beach Garden Apartments, Opp: Century Club, Visakhapatnam.
D-7: **Dikkula Nishanth,**
S/o. Lakshmana Rao, S/o. Jansi Lakshmi (3rd Defendant) Hindu, R/at F3 Beach Garden Apartments, Opp: Century Club, Visakhapatnam.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you and the matter stands posted to **20-06-2023** for your appearance. Therefore, you are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **20-06-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
P. SUNITHA, Advocate
Visakhapatnam. **Cell: 8309503476.**

ల్యాండ్ సీలింగ్ భూముల క్రయవిక్రయాలు చట్ట వ్యతిరేకం కాదా?

పెదబాబును ప్రశ్నించిన ఇనాం రైతులు

సిపిఎం నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడుతున్న పలువురు రైతులు

ప్రజాశక్తి -తగరపువలస : ఎపి భూసంస్కరణల చట్టం (ల్యాండ్ సీలింగ్ యాక్ట్) ప్రకారం ప్రభుత్వానికి అప్పగించిన భూములను క్రయవిక్రయాలు జరపడం చట్ట వ్యతిరేకం కాదా అని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి పెదబాబును పలువురు ఇనాం భూసాగుదారులైన రైతులు కనకల వెంకట రమణ, కాళ్ళ ఆదినారాయణ, కె.పోలినాయుడు, సన్యాసి నాయుడు, అల్లు చిన్నయ్య తదితరులు ప్రశ్నించారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పలనాయుడుతో కలిసి శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏళ్ల తరబడి రైతుల సాగులో ఉన్న భూములను అమ్మకాలు జరపడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అధికార బలాన్ని ఉపయోగించి తనకు అనుకూలంగా అతని కుటుంబ సభ్యులు, మరి కొందరు బి నామీల పేర్లను ఎస్ఎఫ్ఎలో నమోదు చేయించడం ఏ విధమైన పెద్దరికమన్నారు. నారాయణరాజుపేటలో ఇనాం భూములు వందేళ్ళ గా తనకు దఖలు పడ్డాయని చెబుతున్న ఆయన ఆయా భూములను ఏనాడైనా సాగు చేసిన సందర్భం ఉందా అని ప్రశ్నించారు. మజ్జివలస రెవెన్యూ గ్రామంలో కొన్ని ఎకరాల గ్రామ కంఠం భూమిని ఆయన అనుభవించార ని ఆరోపించారు. ఏళ్ల తరబడి సాగులో ఉన్న ఇనాం భూములను సాగుదారులైన తమకే చెందాలని, లేకుంటే ఆత్మ హత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు.

రైతులకు న్యాయం చేయాలి : సిపిఎం

ఇనాం భూ సాగుదారులైన రైతులకు న్యాయం చేయాలని సిపిఎం స్థానిక నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పల నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులతో కలిసి వారు మాట్లాడుతూ, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని రైతుల పక్షాన నిలవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

బస్సు ఢీకొని యువకునికి గాయాలు

ప్రజాశక్తి-సింహాచలం: సింహాచలం చింతచెట్టు ప్రాంతంలో ద్విచక్రవాహనాన్ని ట్రావెల్స్ బస్సు ఢీకొనడంతో యువకునికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం... కుమారి కల్యాణ మండపం నుంచి ద్విచక్రవాహనంపై శ్రావణ్‌కుమార్ (39) ఎండాడ వెళ్తున్నాడు. తెల్లవారి ఐదు గంటల ప్రాంతంలో చింత చెట్టు ప్రాంతం వద్ద ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. శ్రావణ్‌కుమార్ చేతిపై నుంచి బస్సు వెళ్లడంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు గోపాలపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అతన్ని అపోలో ఆసుపత్రికి తరలించారు. సిఐ నరసింహారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గంజాయి పట్టివేత

ప్రజాశక్తి -ఆనందపురం : అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఆనందపురం బ్రిడ్జిపై శుక్రవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం రాత్రి వాహనాలను తనిఖీ చేస్తుండగా ఐషర్ వ్యాన్‌లో సుమారు వెయ్యి కిలోల గంజాయి బయటపడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ఈశ్వరరావు (30), వంటల సూరిబాబు (28) అరెస్టుచేశారు. ఎపి05 టిజి 4665 ఐషర్ వాహనాన్ని పోలీసుల స్వాధీనం చేసుకొని ఆనందపురం స్టేషన్‌కు తరలించారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-పద్మనాభం : జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదినం సందర్భంగా పద్మనాభం జంక్షన్‌లో శనివారం మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు తీవ్రంగా ఉండటంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు జూనియర్ ఎన్‌టిఆర్ యువజన సంఘం సభ్యులు పేర్కొన్నారు.

ఆనంద్ మార్గ్‌లో ఉచిత వసతి

ప్రజాశక్తి - ఆరిలోవ : పాతడైరీఫారం, ఇందిరాగాంధీనగర్‌లో ఉన్న ఆనంద మార్గ్ ఆశ్రమంలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ వేసవి సెలవుల్లో ఉచితంగా వసతి కల్పించి, విద్యా బోధనతో పాటు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కల్పిస్తామని ఆశ్రమం నిర్వాహకులు ఆచార్య సౌమ్యానంద అవధూత తెలిపారు. నాన్ రెసిడెన్షియల్‌గా ఆశ్రమంలో ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు చేరడానికి అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వివరాల కోసం 8074267791, 9550775518 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

వైఎస్ఆర్ బీమా అందజేత

ప్రజాశక్తి- పిఎం పాలెం : ఆరో వార్డు పరిధి ముస్లిం కాలనీ సమీపంలో నివాసముంటున్న ఎస్‌కె.చిన్నశయ్యద్ వ్యక్తి ఇటీవల శంభుఎపాలెం డ్యామ్‌లో ప్రమాదవశాత్తు మృతిచెందడంతో అతని కుటుంబానికి వైఎస్ఆర్ బీమాను ఆరో వార్డు వైసిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బోట్ల అప్పలరాజు, నాయకులు పోతిన ప్రసాద్, లోహిత్, కొండపల్లి వరలక్ష్మి, హుస్సేన్, ఆల్తాఫ్, జామి శివ, సంజీవ్ యాదవ్, జాకప్ పాల్గొన్నారు.

గాజువాక తమ్ముళ్లకు ఝులక్!

ప్రజాశక్తి -గాజువాక : అనకాపల్లి పర్యటన ముగించుకొని శనివారం ఉదయం టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విశాఖ ఎయిర్‌పోర్టుకు వెళ్తుండగా మార్గమధ్యం శనివారం పాత గాజువాకలో టిడిపి నాయకులు స్వాగతం పలికేందుకు నిలుచున్నారు. కార్యకర్తలు తక్కువ సంఖ్యలో ఉండడంతో చంద్రబాబు కాన్వాయ్ ఆపకుండా వెళ్లిపోయారు. దీంతో టిడిపి నాయకులు అసంతృప్తికి గురయ్యారు.

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత

రిటైర్డ్ ఎస్‌పి టిఎస్ఆర్‌ప్రసాద్

క్రీడా సామగ్రి అందజేస్తున్న రిటైర్డ్ ఎస్‌పి టిఎస్ఆర్ ప్రసాద్

ప్రజాశక్తి - ఆరిలోవ : చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని రిటైర్డ్ ఎస్‌పి టిఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఆరిలోవ సిఐ సోమశేఖర్ ఆధ్వర్యాన తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో విద్యార్థులకు క్రీడా సామగ్రిని అందజేశారు. టిఎస్ఆర్.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులను క్రీడలవైపు దృష్టి మళ్లించేందుకు ఈ వేసవి శిక్షణా శిబిరాలు ఎంతో దోహదపడతాయన్నారు. ద్వారకా ఎసిపి ఆర్‌విఎస్ఎన్.మూర్తి మాట్లాడుతూ, క్రీడలతో శారీర దారుఢ్యంతో పాటు మానసికారోగ్యం కలుగుతుందన్నారు. ఆరిలోవ సిఐ సోమశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామగ్రిని, దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సూర్యనారాయణ, అనీల్ కుమార్, కోచ్‌లు సూరిబాబు, రామకృష్ణ, మీనా, వర్మ, సుమన్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వ్యాఖ్యలపై వైసిపి నిరసనలు

సింహాచలంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

పేదలకిచ్చిన ఇళ్ల పట్టాలపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై జిల్లాలో శనివారం పలుచోట్ల వైసిపి శ్రేణులు నిరసన తెలిపాయి.

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు ఆధ్వర్యాన బిఆర్‌టిఎస్ రోడ్డు పెదగదిలి కూడలిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు ఫొటోలతో కూడి ప్లకార్డులను ప్రదర్శిస్తూ ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబు దిష్టి బొమ్మను దగ్ధంచేసేందుకు ప్రయత్నించిన వైసిపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అక్కరమాని రోహిణి, కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు ఇన్‌ఛార్జిలు జగ్గుపిల్ల అప్పలరాజు, పి.ధనలక్ష్మి, సురాడ దాసు, ప్రసాదుల భాగ్యనంద్, సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, ధూళి రఘు, బొండా ఉమామహేశ్వరరావు, చొక్కర శేఖర్, వైదా నారాయణరావు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జంక్షన్‌లో వైసిపి నాయకులు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి అధ్యక్షులు కోరాడ లక్షణరావు, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, నాయకులు బేపల గురునాయుడు, టి.పద్దు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : మండలంలోని తాళ్లవలసలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాసు రాజు, వైస్ ఎంపిపి బోని బంగారునాయుడు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, నారాయణరాజుపేట సర్పంచ్ కాద సూర్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు గాడు శ్రీను, నాయకులు బుద్ధ రాజు సత్యనారాయణరాజు, బోని సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు

సింహాచలం: సింహాచలం ప్రధాన కూడలి వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మను వార్డు అధ్యక్షులు కోలుసు ఈశ్వరరావు, 98వ వైసిపి ఇన్‌ఛార్జి ఎర్రవరం బాబు ఆధ్వర్యాన దగ్ధంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నాయకులు లంక సత్తిబాబు, పీతల అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురంలో వైసిపి ఆధ్వర్యాన నిరసన ర్యాలీ చేపట్టారు. చంద్రబాబు డౌన్ డౌన్, పేద బడుగు బలహీన వర్గాల వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు బంక సత్యం, జడ్‌పిటిసి కొరాడ వెంకటరావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచులు బిఆర్‌బి నాయుడు, గంద్రెడ్డి శ్రీనివాసరావు, చందక సర్పంచ్, బంక శ్రీను, లోడగల రమణ, శ్రీకాంత్ రాజు, పాండ్రంగి అప్పారావు, లంక రాంబాబు కోరాడ అప్పలస్వామి నాయుడు, మండల యూత్ ప్రెసిడెంట్ చందక అప్పలస్వామి వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

గాజువాక : పాతగాజువాకలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.. ఈ కార్యక్రమంలో దేవన్‌రెడ్డి, వైసిపి కార్పొరేటర్లు, వైసిపి మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు

ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఆనందపురం : పుట్టుకతోనే నరాల బలహీనతతో జన్మించిన బాబుకు స్వచ్ఛంద సంస్థలు ఆసరాగా నిలిచి ఆర్థిక సాయం అందజేశాయి. మండలంలోని బోయపాలెం ఒఎస్‌సిజి ఫౌండేషన్, మరికొన్ని సంస్థలు కలిసి రూ.1.45 లక్షలు అందించాయి. శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల మండలం చిన్న కొంగ్రామ్ గ్రామానికి చెందిన ఢిల్లేశ్వరరావు వెల్డింగ్ షాపులో రోజు కూలిగా పనిచేసుకుంటున్నాడు. ఇటీవల అతని భార్య మగ శిశువుకు జన్మనిచ్చారు. పుట్టినప్పటి నుంచీ బాబులో న్యూరో డిజార్డర్ కనిపించటంతో హాస్పిటల్ సిబ్బంది వైద్యం కోసం విశాఖపట్నం తీసుకెళ్లమని సూచించారు. తల్లిదండ్రులు ఆరిలోవ హెల్త్‌సిటీలోని రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్‌లో చేర్పించారు. హాస్పిటల్ యాజమాన్యం రూ.ఒక లక్ష రూపాయలు కట్టమనడంతో ఊరిలో అప్పు చేసి కట్టారు. వైద్యం కోసం ఇంకా ఖర్చు అవుతుందని చెప్పడంతో డీలా పడిపోయారు. ఆర్థిక ఇబ్బందిని సోషల్ మీడియాలో షేర్ చేయడంతో స్వచ్ఛంద సంస్థల సభ్యులు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. దీంతో స్వచ్ఛంద సంస్థల సభ్యులకు బాబు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.

బి2 కాలనీకి బస్సు

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి 6వ వార్డు పరిధి బి2 కాలనీకి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినప్పుడు బస్సు సౌకర్యం కల్పించాలని బి 2 కాలనీ వాసులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును కోరారు. దీనిపై ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆర్‌టిసి అధికారులతో చర్చలు జరిపి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. ఈ బస్సును స్థానిక వైసిపి నాయకులు శనివారం ఉదయం ప్రారంభించారు. బస్సు సౌకర్యం కల్పించినందుకు కాలనీవాసులు, అక్కడున్న బాబా కాలేజ్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న శంభువానిపాలెం గ్రామానికి కూడా బస్సు సౌకర్యం ఏర్పాటుచేస్తామని ముత్తంశెట్టి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు అధ్యక్షులు బోట్ల అప్పలరాజు, జనరల్ సెక్రెటరీ పోతిన ప్రసాద్, గుంటుబోయిన సంజీవ్, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ లోహిత్, వార్డు మహిళా అధ్యక్షులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్సును ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

చంద్రబాబును కలిసిన సనపల కీర్తి

చంద్రబాబును కలిసిన కీర్తి

ప్రజాశక్తి -మాధవధార : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును 51వ వార్డు టిడిపి అధ్యక్షులు సనపల కీర్తి శనివారం ఎయిర్‌పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ తన తండ్రి మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు హయాంలో వార్డు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక వార్డు అభివృద్ధిలో కుంటుపడిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కంచరపాలెం : జివిఎంసి 53వ వార్డు పరిధి పార్వతీనగర్, గ్రీన్ గార్డెన్స్‌లో కల్వర్టు నిర్మాణానికి ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ బర్కత్ అలి, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, ఎం.సునీల్, హనుమంతు, సుశీల, జయ, వెంకటరమణ, ఎఇ ఉష తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ నిర్మాణానికి 100 బస్తాల సిమెంటు వితరణ

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 74వ వార్డు పరిధి దల్లివానిపాలెంలో శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ 100 బస్తాల సిమెంటును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామ దేవత శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం సహాయ సహకారాలు అందించాలని 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డిని కోరగా ఆయన సూచన మేరకు ఎంపీని కలిసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో దల్లి పైడికొండ, పాల శ్రీను, గోదేసి అప్పారావు, నంబాల సూరిబాబు, పాల శ్రీను, పాల సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్‌లో సుమన్ ట్యుటోరియల్స్‌కు ర్యాంకులు

ప్రజాశక్తి-మాధవధార : మురళీనగర్ ఈస్ట్ అయ్యప్పనగర్‌లో గల సుమన్ ట్యుటోరియల్స్ విద్యార్థులు ఈ ఏడాది ఏపీ పాలిసెట్-2023 ఫలితాల్లో స్టేట్ ర్యాంకులను కైవసం చేసుకున్నట్లు వ్యవస్థాపక చైర్మన్ ఆర్.సుమన్ ప్రకాశం తెలిపారు. శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన అభినందించారు. ఫలితాల్లో వరుసగా ఎఎస్‌వి.కల్యాణ్ (2933), జె.కోమలి (3865), ఎం.నయనతారక (7149), ఎస్.భవ్యశ్రీ (7626), కెఎస్‌కె.చైతన్య (8062), పి.మౌలిక (8501), జి.దేవి (10180) రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధించారని చైర్మన్ తెలిపారు. కోచింగ్ సెంటర్ నుంచి 56 మంది విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకు హాజరుకాగా శతశాతం అర్హత సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బాబూరావు, ప్రిన్సిపల్ దేవరాజు, ఎజిఎం కిశోర్, వైస్ ప్రిన్సిపల్ రవి తదితరులు పాల్గొన్నారు.

చర్మకారులకు గొడుగులు అందజేయాలి

ప్రజాశక్తి -కంచరపాలెం : చెప్పులు కుట్టుకోవడమే ప్రధాన జీవనాధారంగా బ్రతుకుతున్న చర్మకారులకు ప్రభుత్వం గొడుగులు అందజేయాలని పారా లీగల్ వాలంటీర్ శంకరరావు కోరారు. సీజన్లతో సంబంధం లేకుండా ఎండవాన ల్లో వృత్తిని కొనసాగించే వీరికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తిచేశారు. వేసవిలో చర్మకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆరుబయట, చెట్ల మాటున, ఫుట్‌పాత్‌లపై ఎండనకవాననక పొట్టకూటి కోసం వృత్తిని కొనసాగిస్తూ కష్టపడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే కులవృత్తి దారులంతా సోషల్ వెల్ఫేర్ అధికారికి వినతి పత్రం అందజేసినా ఎటువంటి స్పందనా లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గం

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ

సదస్సులో మాట్లాడుతున్న ఎంవిఎస్.శర్మ

ప్రజాశక్తి-ఉక్కునగరం : దేశవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికి సోషలిజమే మార్గమని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి సందర్భంగా స్టీల్ సిఐటియు ఆధ్వర్యాన ఉక్కునగరం యూనియన్ కార్యాలయంలో 'మూడు దశాబ్దాల నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలు- ప్రభుత్వ రంగం- కార్మికులు- ప్రజలపై ప్రభావం' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య వక్తగా ఎంవిఎస్.శర్మ హాజరై మాట్లాడారు. పెట్టుబడిదారీ సమాజం సమస్యలను సృష్టిస్తోందన్నారు. వాటి మధ్యలో జీవనం గడుపుతూ, పరిష్కరిస్తామన్న భ్రమలను కల్పిస్తున్న రాజకీయాలను నమ్మడమే ప్రజల అమాయకత్వమని వివరించారు. ఇదే సమయంలో సోషలిస్టు దేశాలలో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. నయా ఉదారవాద విధానాల్లో విద్య, వైద్యం ప్రైవేటీకరణకు స్వాగతించి ప్రభుత్వ రంగాన్ని రక్షించుకోవాలనుకోవడం ఎండమావి కోసం పరిగెత్తడం వంటిదని స్పష్టం చేశారు. మన దేశంలోని ప్రజల కొనుగోలు శక్తి కంటే బ్రిటన్ ప్రజల కొనుగోలు శక్తి 18 శాతం ఎక్కువ, చైనాలో 5 శాతం ఎక్కువ, బ్రెజిల్‌లో నాలుగు శాతం ఎక్కువ అని తెలిపారు.

మనదేశంలో 94 శాతం యూనియన్ రహిత కార్మిక వర్గం ఉందని, కేవలం 6శాతం మాత్రమే యూనియన్ కార్మిక వర్గం ఉందని చెప్పారు. ఈ 94 శాతంలో ఐటి, ఉబర్, ఓలా, రాపిడో, జొమాటో, స్విగ్గి తదితర రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారని, వారి హక్కులను యాజమాన్యాలు కాలరాస్తున్నాయని విమర్శించారు. ఈ రంగాల్లో యువతరం ఎక్కువగా ఉందని, వారికి అర్థమయ్యేలా కార్యాచరణ రూపొందించి, వారిని పోరాటాలలోకి దించడం మనందరి ప్రధాన కర్తవ్యం కావాలని, అదే పుచ్చలపల్లి సుందరయ్యకి నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ముందుగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన ఉప్పిలి కన్నారావుకు సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ జ్యోతీశ్వరరావు, నగర సిఐటియు అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, పి.శ్రీనివాసరాజు, ఒప్పంద కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, స్టీల్ సిఐటియు నాయకులు బి.అప్పారావు, కె.గంగాధర్, యు.వెంకటేశ్వర్లు, టివికె రాజు, పుల్లారావు, నీలకంఠం, కృష్ణమూర్తి, బి.తౌడన్న, భానుమూర్తి, డిసిహెచ్ వెంకటేశ్వరరావు, డిఎస్ఆర్‌సి.మూర్తి, ఒవి.రావు, కెపి.సుబ్రహ్మణ్యం తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా సంఘం ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. ముందుగా ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలను ఆలపించారు.

చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-విశాఖపట్నం : జివిఎంసి 87వ వార్డు పరిధి కణితి కాలనీ కళింగ వీధి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద కళింగ వాలీబాల్ టీమ్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వార్డు వైసిపి నాయకులు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఈ చలివేంద్రం ద్వారా తాగునీరు, మజ్జిగ, వాటర్ మిల్లర్ జ్యూస్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైసిపి నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, వాలీబాల్ టీం సభ్యులు ప్రగడ ధనంజయ్, దుగ్గపు గిరిబాబు, ప్రగడ భరత్ కుమార్, మార్పు ధనంజయ్, ప్రగడ విజయ్‌కుమార్, ప్రగడ శేఖర్, బొడ్డ హేమంత్, పుల్లట పృధ్వి, బొడ్డ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైసిపి నాయకులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

భీమునిపట్నం : స్థానిక కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యాన స్థానిక చిన బజారు బస్టాప్ వద్ద శనివారం ఏర్పాటుచేసిన మజ్జిగ చలి వేంద్రాన్ని స్థానిక సిఐ కె.లక్ష్మణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ కె శ్రీరామచంద్రమూర్తి, సభ్యులు రాంబాబు, లక్ష్మణరావు, రాము, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఎంపీ, హర్యానా మంత్రిని బర్తరఫ్ చేయాలి

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న ఐద్వా నాయకులు

ప్రజాశక్తి -గాజువాక : బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ షరణ్ సింగ్‌ను, హర్యానా మంత్రి సందీప్ సింగ్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలని కోరుతూ తోకాడ ఐద్వా కమిటీ ఆధ్వర్యాన శనివారం సాయంత్రం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తోకాడ సమైక్య అపార్ట్‌మెంట్ నుంచి కుంచమాంబ కాలనీ వరకు ప్రదర్శన సాగింది. తక్షణమే వారిని పదవుల నుంచి తొలగించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ జోన్ అధ్యక్షులు కె.వరలక్ష్మి, బి.పద్మావతి, జి.శాంతి, హేమలత, కొండమ్మ, యు.లక్ష్మి, పద్మ, కె.వేణు పాల్గొన్నారు.

54వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి -కంచరపాలెం : జివిఎంసి 54వార్డు దుర్గనగర్-3 సచివాలయం పరిధిలోని శ్రీనగర్, బాపూజీనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు, వార్డు కార్పొరేటర్ చల్లరజినీశ్వరరావు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. విద్య, వైద్యం,ఉపాధి ప్రతి పేదవాడికీ అందేలా పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకరాజు, ఎం.సునీల్, చిరంజీవి, రవణమ్మ, వెలగ శ్రీను, నమ్మి శంకర్, చల్ల బాలకృష్ణ, సారిపల్లి జగదీష్, నాగరాజు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న కెకె.రాజు

వాలంటీర్ దేవికి సేవారత్న

ప్రజాశక్తి-గాజువాక: వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా జీవీఎంసీ 65వ వార్డు సంజీవిగిరి కాలనీ సచివాలయ పరిధికి చెందిన వాలంటీర్ డి.దేవి సేవా రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు సచివాలయంలో ఆమెను అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సేవా భావంతో పనిచేసి పదిమందికీ ఆదర్శంగా నిలుస్తున్న వాలంటీర్‌కు ఇటువంటి గౌరవం దక్కడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ ప్రధాన కార్యదర్శి పెద్దింటి మంగునాయుడు, జన సతీష్, పెంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

శ్యామలాంబ హుండీ లెక్కింపు

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 26వ వార్డులోని శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు చేపట్టారు. నెల రోజులకు గానూ రూ.14,301 ఆదాయం వచ్చినట్లు దేవదాయశాఖ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకుడు మురళి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి అమ్మవారి పండగ

శ్యామలాంబ అమ్మవారి పండగను ఆదివారం నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మురళి తెలిపారు. ఈ నెల 24వ తేదీన తోళేలు పండుగ, 25న పరస, 26న అనుపు కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు శనివారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటికి సంబంధించి అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపనలో పాల్గొన్న ఎంపి సత్యవతి, ఎమ్మెల్యే కన్నబాబురాజు

ప్రజాశక్తి -మునగపాక రూరల్: మండలంలోని చూచుకొండ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపి డాక్టర్ భీశెట్టి వెంకట సత్యవతి, ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు శనివారం ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేపట్టారు. అనకాపల్లి ఎంపీ నిధులు రూ.67 లక్షలు విడుదల కాగా, దానిలో రూ. 50 లక్షల తో నిర్మించబోయే కల్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన, అదేవిధంగా రూ. 12 లక్షలతో నిర్మించిన ధోబి ఘాటును, రూ .5 లక్షలతో నిర్మించిన శ్మశాన వాటిక ప్రహరీ గోడను ప్రారంభం చేశారు. ర్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు.సుకుమార్ వర్మ, జెడ్‌పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దొడ్డి వెంకట సూర్య అప్పారావు, ఎంపిపి మల్ల జయలక్ష్మి వైసిపి మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చంనాయుడు, ఘనపర్తి సర్పంచ్ చదరం గణేష్‌నాయుడు, ఎంపిటిసి కాండ్రేగుల కిరణ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు పెంటకోట హరే రామ, కోనపల్లి రామ్మోహన్ రావు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి

మాట్లాడుతున్న కలెక్టర్ రవి పటాన్ శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి : బాలల హక్కులను పరిరక్షిస్తూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు, సంస్థలు, గృహాల్లో ఎక్కడా బాల కార్మికులు ఉండరాదన్నారు. బాలల హక్కుల పట్ల సమాజంలో పూర్తి అవగాహన కల్పించాలన్నారు. బాలలను కార్మికులుగా ఉపయోగించుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారం, సేవలు వినియోగించుకోవాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు గ్రామ, మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ సెక్రెటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్ మెంబర్లుగా ఉంటారని, మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపిడిఒ, సిడిపిఒ సభ్యులుగా ఉంటారన్నారు. ముఖ్యంగా హోటళ్ళు, చిన్న పరిశ్రమలు, క్వారీలు, ఇటుక బట్టీలపై ఆకస్మిక దాడులు చేయాలన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రధాన పాత్ర వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి ఉషారాణి, డిఆర్‌డిఎ పిడి డైజీ, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎ హేమంత్, సిడిపిఓలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షలు ప్రశాంతం

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో ఎపి ఆర్ ఎస్ క్యాట్ 2023 తొమ్మిది కేంద్రాల్లోనూ, ఏపీఆర్జేసీ, డిసి 2023 పరీక్షలు 13 కేంద్రాల్లోనూ శనివారం ప్రశాంతంగా ముగిసాయి. ఎపిఆర్ఎస్ క్యాట్ 2023 ఐదో తరగతిలో 1442 మందికిగాను 1219, ఆరో తరగతిలో 335 మందికి 225, ఏడవ తరగతి 123 మందికి 84, ఎనిమిదవ తరగతిలో ప్రవేశానికి 42 మందికి 28 మంది మొత్తం 82 శాతం హాజరయ్యారు. అలాగే ఇంటర్ ఎంపిసిలో ప్రవేశానికి 2100 మందికిగాను 1837 మంది, బైపిసి లో 641 మందికిగాను 532, ఎంఇసి/ సిఇసిలలో 80 మందికి 69 మంది హాజరయ్యారు. వీరి శాతం 86.4 గా ఉంది. అలాగే బిఎలో ఆరుగురికి 5, బీకాంలో 20 మందికి 18, బిఎస్‌సిలో 33 మందికి 27 మంది హాజరయ్యారు. వీరి శాతం 84.7 శాతం గా ఉందని డిఇఒ ఎం వెంకటలక్ష్మమ్మ తెలిపారు. పరీక్ష కేంద్రాలను కన్వీనర్‌తో పాటు తాము సందర్శించినట్లు తెలిపారు.

మహిళా రెజ్లర్ల పోరాటానికి సంఘీభావం

నిందితులపై కఠిన చర్యలకు ఐద్వా నేతల వినతి

జెసి జాహ్నవికి వినతిపత్రం ఇస్తున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి.- అనకాపల్లి : జాతీయస్థాయిలో మహిళా రెజ్లర్ల పై లైంగిక దాడికి పాల్పడిన బిజెపి ఎంపీ, హర్యానా రాష్ట్ర మంత్రిని పదవి తొలగించి అరెస్టు చేయాలని ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు మాణిక్యం డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జెసి ఎం జాహ్నవికి 1100 మంది సంతకాల సేకరణతో కూడిన వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవం, న్యాయం కోసం పోరాడుతున్న మహిళా రెజ్లర్లకు ఐద్వా అనకాపల్లి జిల్లా కమిటీ సంఘీభావాన్ని తెలిపారు. ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకునేంతవరకు పోలీసులు చట్టపరంగా కనీసం ఎఫ్ఐఆర్. కూడా నమోదు చేయకపోవడం అప్రజాస్వామికమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన వారు బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్, హర్యానా మంత్రి సందీప్ సింగ్‌పై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లైంగిక వేధింపుల కేసులో నిందితులకు కేంద్ర ప్రభుత్వం అంగా నిలవడాన్ని యావత్ ప్రపంచం చీదరించుకుంటున్నా బిజెపి పెద్దలకు చీమకుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. ఇటువంటి కేసుల్లో సత్వర న్యాయానికి నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ జరిపి, పోరాటం చేస్తున్న మహిళా రెజ్లర్లకు న్యాయం జరగాలంటే సుప్రీంకోర్టు జడ్జి లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నిరసన ప్రదేశంలో విద్యుత్తును పునరుద్ధరించాలని, అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన తెలిపే హక్కును గౌరవించాలన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రతినిధులు డిడి వరలక్ష్మి, ఆర్ లక్ష్మి, జి కనక లక్ష్మి, బి సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

వైసిపికి ఓటమి భయం పట్టుకుంది!: పీలా

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి పట్టణంలో చంద్రబాబు రోడ్ షోకు వచ్చిన జన సంద్రాన్ని చూసి వైసిపి నాయకులకు ఓటమి భయం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు పాలనను ప్రజలందరూ కోరుకుంటున్నారనడానికి అనకాపల్లి సభకు తరలివచ్చిన జనసందోహమే నిదర్శనమన్నారు. బాబు వస్తేనే రాష్ట్రానికి మనుగడ, అభివృద్ధి అని ప్రజలు నమ్మారని, అందుకే స్వచ్ఛందంగా తరలివచ్చి సభ, రోడ్‌షోను విజయవంతం చేశారన్నారు. చంద్రబాబు రోడ్ షో, సభకు తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే అనకాపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు, నల్ల బెల్లంపై నిషేధం ఎత్తివేత హామీలను అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు మళ్ల సురేంద్ర, కాయల మురళి, ఎంఎస్ఎన్‌కె. జోగి నాయుడు, పొలారపు త్రినాధ్, సబ్బవరపు గణేష్, సిద్దిరెడ్డి శ్రీనివాసరావు, పెంటకోట రాము, వేగి గోపి, సత్తిబాబు, కృష్ణ, ఎంఎస్ఎన్, తదితరులు పాల్గొన్నారు.

సీతారామశాస్త్రి సాహిత్యానికి సుస్థిర స్థానం

సీతారామశాస్త్రి కి నివాళులర్పిస్తున్న పలువురు

ప్రజాశక్తి -.అనకాపల్లి : ప్రముఖ సినీ గేయరచయిత పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి 68వ జయంతిని శనివారం అనకాపల్లి ఉడ్ పేటలోని ప్రముఖ సంగీత నృత్య కళాశాల కల్యాణి అకాడమి ఆఫ్ ఆర్ట్స్‌లో నిర్వహించారు, ఈ సందర్భంగా అకాడమి కరస్పాండెంట్, సంగీత దర్శకులు ఇంద్రగంటి లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ సిరివెన్నెల జయంతి జరుపుకోవడం ఆనందంగా వుందన్నారు. ఆయన మన మధ్య లేకపోయినా, పాటల రూపంలో సీతారామశాస్త్రి ప్రజల హృదయాల్లో చిరంజీవిగా వుంటారన్నారు. సినీ సాహిత్యానికి ఒక గౌరవాన్ని, వన్నె తీసుకువచ్చిన ఘనత సీతారామశాస్త్రికే దక్కుతుందని, సినిమా పాటను ప్రేక్షకుల్ని అలోజింప చేసే విధంగా కూడా రాయవచ్చని నిరూపించిన కవి సీతారామశాస్త్రి అన్నారు. ఆయన స్ఫూర్తితో ఎంతోమంది భావికళాకారులుగా ఈ ప్రాంతం నుండి ఎదగాలని ఆశిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో కళ్యాణి అకాడమి ప్రిన్సిపాల్ ఎన్. వెంకటలక్ష్మి, కొడుకుల శ్రీకాంత్, రేబాక మధు, బర్నికాన రాము, వెంపరాల శర్మ, వుప్పల సాయి, శ్రీకాంత్, అకాడమి విద్యార్థులు పాల్గొన్నారు.

భూ హక్కు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

శాశ్వత భూ హక్కు పాస్ పుస్తకాలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని కొత్తపల్లి రెవెన్యూ గ్రామంలో సమగ్ర భూ సర్వే పూర్తయిన రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. శనివారం కొత్తపల్లి సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమములో ఇన్‌ఛార్జి తహశీల్దార్ సురేష్‌నాయుడు, ఎంపిపి కలగా లక్ష్మి భూహక్కు పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయనాయుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, అద్దేపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించండి

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ముత్యాల నాయుడు

ప్రజాశక్తి- కె.కోటపాడు : మహాత్మా గాంధీ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీల న్యాయపరమైన డిమాండ్లను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రొంగలి ముత్యాల నాయుడు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపుమేరకు మండలంలోని వి.సంతపాలెం, వారాడ గ్రామాలలో శనివారం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు దినసరి రూ.600 కూలి చెల్లించాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, వేసవి అలవెన్స్ చెల్లించాలని. పాత పద్ధతిలో పనికల్పించి గునపం, పార, తట్ట ఇతర పనిముట్లకు డబ్బులు చెల్లించాలని కోరారు. పనిప్రదేశంలో తాగునీరు, నీడ, ప్రథమచికిత్స కిట్టను ఏర్పాటు చేయాలని కోరారు.

ఉపాధి కల్పించకుంటే భృతి చెల్లించండి

22న కూలీలతో కలెక్టరేట్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండలంలోని తిమిరాం గ్రామంలో ఉపాధికూలీలకు రెండు వారాలుగా పని కల్పించడం లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న ఆరోపించారు. జాబ్ కార్డున్న కుటుంబాలకు పని కల్పించలేని పరిస్థితుల్లో ఉపాధిహామీ చట్టంలోని నిబంధనల ప్రకారం వారికి భృతి చెల్లించాలన్నారు. ఈ రెండూ చేయకుండా, ఉపాధి కూలీల కుటుంబాలకు పనిలేక, పస్తులుండే పరిస్థితి కల్పించిన అధికారుల నిర్వాకంపై ఈ నెల 22న కలెక్టరేట్ వద్ద కూలీలతో ఆందోళన చేస్తామని వెంకన్న హెచ్చరించారు. మండలంలోని చెరువులన్నీ కబ్జాకు గురవ్వడం, ఉన్న ఒక్క చెరువులో పనిచేసేందుకు ఆయకట్టుదారుల నుంచి అభ్యంతరంతో పనులు చేపట్టలేని పరిస్థితి ఉన్నందున అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, లేకుంటే మండల పరిషత్ ఎదుట కూలీలతో నిరవధిక నిరసనలు చేపడతామన్నారు.

23న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి -అనకాపల్లి : రేబాక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 23న మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి చాముండేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి నుంచి పీజీ వరకు చదువుకున్న 18 నుంచి 35 సంవత్సరాలలోపు యువత హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 7013342667 సంప్రదించాలన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంఎంఎల్ కాలేజీ విద్యార్థులు

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

ప్రజాశక్తి-అనకాపల్లి : విజయనగరంలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విశాఖ జిల్లా తరపున అత్యధికంగా ఎంఎంఎల్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడంపై ఆ కాలేజీ పాల్గొంటారని ప్రిన్సిపాల్ డాక్టర్ జి జయబాబు ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఖోఖోపోటీల్లో ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను శనివారం కళాశాల అధ్యక్షులు కె.ఎస్.ఎన్. మంగరాజు, కరస్పాండెంట్ దాడి శ్రీనివాసరావు, కళాశాల పాలకవర్గ సభ్యులు వాసిరెడ్డి బాలకృష్ణ, సూపరింటెండెంట్ పి.అనురాధ, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ కె.వి.ఎస్.నాయుడు, వై.నాయుడు, కోచ్ ఎ.నూకయ్య నాయుడు, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

చిత్తశుద్ధితో పనిచేయకుంటే చర్యలు

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

విద్యాశాఖాధికారులతో మాట్లాడుతున్న ప్రవీణ్‌ప్రకాష్

ప్రజాశక్తి- కశింకోట : విద్యాశాఖ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధి, అంకితభావంతో పనిచేసి సేవలు అందించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ సూచించారు. శుక్రవారం రాత్రి కశింకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నాలుగో విడత పంపిణీకి సిద్ధంగా ఉన్న జగనన్న కిట్లను పరిశీలించారు. జగనన్న కిట్లలో పిల్లలకు ఇచ్చే బూట్లు, ఇతర వస్తువుల నాణ్యతను పరిశీలించారు, ఎక్కడైనా నాణ్యతాలోపం ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యాశాఖ అధికారులు పనితీరులో లోపముంటే శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోనని హెచ్చరించారు. కశింకోటలో ఎంఇఒ, సిఆర్‌పిలు, ఎంఎస్ కోఆర్డినేటర్, పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఐఇఆర్‌టి ఉపాధ్యాయుల పనితీరుపై ఆరాతీశారు. కార్యక్రమంలో విద్యాశాఖ ఆర్‌జెడి జ్యోతి కుమారి, జగనన్న కిట్ల జిల్లా కోఆర్డినేటర్ శకుంతల, డిఇఒ వెంకటలక్ష్మమ్మ, సమగ్ర శిక్ష అసిస్టెంట్ మోనిటరింగ్ అధికారిని లక్ష్మీ, ఎంఇఒ కె.చిట్టి బాబు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ టి కృష్ణ, సిఆర్‌పిలు వసంత, లక్ష్మణ ఉన్నారు

చంద్రబాబు వ్యాఖ్యలు దారుణం

మాట్లాడుతున్న వైసిపి నేత దిలీప్‌కుమార్

ప్రజాశక్తి -అనకాపల్లి : అనకాపల్లిలో నిర్వహించిన రోడ్‌షో, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం సభలో చంద్రబాబు వ్యాఖ్యలను వైసిపి నేతలు తీవ్రంగా ఖండించారు. రింగ్ రోడ్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ,. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని సైకో అని చంద్రబాబు అనడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్టీఆర్, ఆయన కుటుంబాన్ని అవసరానికి వాడుకుని విడిచిపెట్టే స్వార్థ మనస్తత్వం చంద్రబాబుదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీ అధినేతగా తమ పార్టీ ప్రజలకు ఏం చేస్తారో చెప్పుకోవాల్సింది పోయి, అంతా విమర్శలకే పరిమితం చేయడం దుర్మార్గమన్నారు. జెండా, అజెండా, మేనిఫెస్టో చంద్రబాబు అనకాపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి అమర్నాథ్ పై విమర్శలు చేయడం చంద్రబాబు దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. సహకార రంగంలోని తుమ్మపాల చక్కెర కర్మాగారాన్ని చంద్రబాబు అమ్మకం పెడితే, తామంతా న్యాయస్థానాన్ని ఆశ్రయించి అడ్డుకున్నామన్నారు. విస్సన్నపేట భూములపై మంత్రి విసిరిన చాలెంజ్‌కు చంద్రబాబు కట్టుబడి ఉండాలన్నారు. వైసిపి పట్టణ శాఖ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు బివి, సత్యవతి, యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్, ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా గున్నయ్యనాయుడు, పట్టణ అధికారి ప్రతినిధి ఆళ్ల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి గైపూరి రాజు పాల్గొన్నారు.

22న వార్షికోత్సవం

ప్రజాశక్తి- మునగపాక రూరల్: మండలంలోని నాగులపల్లిలో ఈనెల 22న నిర్వహించనున్న చంద్రశేఖర మహాస్వామి పిరమిడ్ ధ్యానకేంద్రం ఐదవ వార్షికోత్సవ వేడుకల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. బుద్ధ సిఇఒ పులమరిసెట్టి చంద్ర వాని,ప్రెసిడెంట్ శానా త్రినాథ్, కార్యదర్శి పెంటకోట రాజేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ధ్యాన గురువు సుజాత మాట్లాడుతూ వార్షికోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సోమేశ్వరమ్మ, రోటరీ ప్రతినిధులు పవన్, అనిల్ పాల్గొన్నారు.

అధికారుల నిర్వాకంతో తాగునీటికి అవస్థలు

ప్రజాశక్తి -బుచ్చెయ్యపేట: అధికారుల నిర్వాకం, నిర్లక్ష్యంతో మండు వేసవిలో సైతం రెండు నెలలుగా నేతవానిపాలెం గ్రామస్తులు తాగునీటిని నానా ఇబ్బందులు పడుతున్నారు. కశింకోట, బంగారు మెట్ట రోడ్డు విస్తరణలో భాగంగా నేతవానిపాలెం గ్రామంలో మంచినీటి ట్యాంకు పైపులైన్లను రెండు నెలల క్రితం పగలగొట్టారు. దీంతో రెండు నెలలుగా గ్రామానికి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. గ్రామస్తులు తాగునీటి కోసం పంటపొలాలు, వ్యవసాయ మోటార్లు, శ్మశానం వద్దగల చేతి బోరును ఆశ్రయిస్తూ నానా అవస్థలు పడుతున్నారు. అయితే నాలుగు రోజుల క్రితం ట్యాంక్ నుండి ఒక పైపును ఏర్పాటు చేసి, కేవలం రోడ్డు పక్కన మాత్రమే కొన్ని కుళాయిలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. దీంతో గ్రామంలో గల రామాలయం, బోడి వారి వీధి, మడగల వారి వీధి, వియ్యపు వారి వీధి, కాలనీ తదితర వీధుల్లో గతంలో ఉన్న 50 నుండి 60 మంచినీటి కుళాయిలకు ఇప్పటికీ నీటి సరఫరా నిలిచిపోయింది. ఇటీవల వేసిన కొన్ని కుళాయిలు కూడా అలంకారప్రాయంగా రోడ్డు పక్కన మాత్రమే వేశారు. గ్రామస్తులు తాగునీటి ఇబ్బందులపై సంబంధిత అధికారులు కన్నెత్తి చూడటం లేదని, ఇప్పటికైనా స్పందించి, మునుపటిలా అన్ని కుళాయిలకు తాగునీటిసరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటి కోసం కుళాయి వద్ద వేచి ఉన్న చిన్నారులు

శ్మశానవాటిక నిధులు స్వాహాపై నిలదీత

'ప్రజాశక్తి' కథనంపైనే ప్రధాన చర్చ ... అధికారులను ప్రశ్నించిన వైస్ ఎంపిపి

వాడీవేడిగా పరవాడ మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- పరవాడ : పరవాడ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం వాడీవేడిగా సాగింది. ఎంపిపి పైల వెంకటపద్మ లక్ష్మీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే అదీప్ రాజ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. గొల్లగుంట శ్మశానవాటికలో నిధులస్వాహాపై ప్రజాశక్తిలో వచ్చిన కథనంపై సుదీర్ఘచర్చ జరిగింది. దీనిపై వాస్తవాలేంటో, అయితే అధికారులు తీసుకున్న చర్యలేమిటో చెప్పాలంటూ వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావుతో పాటు పలువురు సభ్యులు ఎంపిడిఒ హేమసుందర రావు, ఇఒపిఆర్‌డి పి.పద్మజను నిలదీశారు. ఎజెండా ప్రకారం శాఖల వారీగా జరిగిన చర్చలో భాగంగా 'గొల్లగుంట శ్మశానవాటిక పేరిట నిధులు స్వాహా' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనంపై చర్యలేంటో చెప్పాలని పరవాడ వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు అధికారులను నిలదీశారు. ఈ వ్యవహారంలో. అప్పటి సర్పంచ్, అధికారులు పాత్రపై అనుమానాలు ఉన్నాయన్నారు. ముస్లిం మైనార్టీలకు చెందిన శ్మశానవాటికకు సంబంధించి లక్షల్లో నిధులు స్వాహా జరిగితే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిధులు మంజూరయ్యాయా? విడుదలైన నిధులతో పనులు చేశారా? లేకుంటే పనిచేయకుండానే ఎంబుక్‌లో నమోదు చేసి నిధులు స్వాహా చేశారా చెప్పాలని నిలదీశారు. దీనికి సంబంధించి బిల్లులను ఏవిధంగా చెల్లించారో చెప్పాలన్నారు. అధికారులు దాటవేత ధోరణిలో సమాధానం చెప్పడంపై వైస్ ఎంపిపితోపాటు పలువురు సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు స్వాహా వ్యవహారంపై పత్రికల్లో కథనం వచ్చి ఇన్ని రోజులౌతున్నా ఎటువంటి చర్యలు లేకపోవడం వెనుక ఆంతర్యమేమిటో చెప్పాలని నిలదీశారు. తక్షణం తగు చర్యలు తీసుకోకుంటే ఉన్నతాధికారులకు, తానే నేరుగా ఫిర్యాదు చేస్తానని వైస్ ఎంపిపి వెల్లడించారు.

వాలంటీర్లకు అవార్డుల ప్రదానం

అంతకుముందు మండల సభ ప్రారంభం కాగానే 'వాలంటీర్లకు వందనం' కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులను ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వపాలనలో సచివాలయ వ్యవస్థకు, అందులోనూ వాలంటీర్లకు ప్రత్యేక స్థానం ఉందని, ప్రతిఫలం ఆశించకుండా సేవలను అందించే వాలంటీర్లను అవార్డులతో గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. సమావేశంలో జెడ్‌పిటిసి పిఎస్ రాజు, వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరరావు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వాలంటీర్లకు సేవా అవార్డులను అందజేస్తున్న ఎమ్మెల్యే

చిరుధాన్యాల సాగు విస్తరణకు చర్యలు

మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి : చిరుధాన్యాల సాగు విస్తరణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవిసుభాష్ పట్టన్‌శెట్టి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశము కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గత సమావేశంలోని అంశాలను, ప్రగతిని సమీక్షించారు. వ్యవసాయ యాంత్రికరణలో 148 కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు, చిరుధాన్యాల పంటలకు పెరుగుదల, కిసాన్ డ్రోన్ల ఏర్పాటులో ప్రగతిపై జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు వివరించారు. ఈఏడాది చిరుధాన్యాల సాగు గణనీయంగా పెరగాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వెటర్నరీ, ఫిషరీస్ అధికారుల సంబంధిత శాఖల పురోగతిని వివరించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి పంట నష్ట పరిహారం నివేదిక, వ్యవసాయ యాంత్రికరణ, భూసార పరీక్షల ప్రగతి, విత్తన, సరఫరా ఎరువుల సరఫరా, రైతు భరోసా, పిఎం కిసాన్ తదుపరి విడత విడుదలకు రైతులు నమోదు ప్రక్రియ, ప్రకృతి వ్యవసాయం అంశాలపై రైతులకు సూచనలు ఇచ్చి, అన్ని రకాల పథకాలు వారికి చేరాలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పశు వైద్యశాఖ కు సంబంధించి ఆర్‌బికెలలో పశువైద్యం, పశువుల దాణా, జగనన్న పాలవెల్లువ, వైఎస్ఆర్ చేయూత, నెక్స్ట్ స్టార్ట్ అప్ సెమిన్ ప్రగతిపై ఆదేశాలు జారీ చేశారు. అలాగే మత్స్య శాఖకు సంబంధించి మత్స్యకార భరోసా, ఫిష్ రిటైల్ అప్రూవల్ ఇతర అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. ఉద్యాన శాఖ, పట్టుపరిశ్రమ, నీటిపారుదల శాఖల ప్రగతిపై సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ప్రభాకరరావు, మత్స్యశాఖ అధికారి లక్ష్మణరావు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట మీదుగా ఆర్‌టిసి బస్సులు నడపండి

ప్రజాశక్తి- బుచ్చెయ్యపేట :బుచ్చెయ్యపేట మండల కేంద్రం మీదుగా అనకాపల్లి నుంచి వడ్డాది, పాడేరుకు ఆర్‌టిసి బస్సులు నడపాలని మండల పరిరక్షణ సమితి నాయకులు, న్యాయవాది చొప్ప బుల్లిరావు అధికారులకు, ప్రజా ప్రతినిధులను కోరారు. మండలంలో పలు గ్రామాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు అనకాపల్లిలోని పలు కళాశాలలో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ తదితర కోర్సుల్లో చదువుకుంటున్నారని అన్నారు. విద్యార్థులకు రాకపోకలకు అనుగుణంగా బస్సు సౌకర్యాలు లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరోవైపు కొంతమంది తల్లిదండ్రులు ఛార్జీలు చెల్లించక తమపిల్లలను చదువులను మధ్యలోనే ఆపించేస్తున్నారన్నారు. అనకాపల్లి జిల్లా కేంద్రంగా ప్రకటించారే తప్ప, మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు కనీసం బస్సు సౌకర్యాలు లేవన్నారు. బుచ్చెయ్యపేట మండల కేంద్రం నుండి అనకాపల్లి వెళ్లడానికి ఒక్క బస్సు కూడా లేకపోవడం సరికాదని, దీనిపై అధికారులు దృష్టి పెట్టి, ప్రజల సౌకర్యార్థం అనకాపల్లి నుంచి బుచ్చెయ్యపేట, వడ్డాది మీదుగా బస్సులను నడపాలని కోరారు.

ఘనంగా జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు

రోగులకు రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎన్‌టిఆర్ అభిమానులు

ప్రజాశక్తి- అనకాపల్లి : ప్రముఖ చలనచిత్ర నటులు జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో బాలకృష్ణ జూనియర్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలను ఫాన్స్ గౌరవ అధ్యక్షులు పోలిమేర నాయుడు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పోలిమేర నాయుడు మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా నందమూరి కుటుంబంపైమక్కువతో జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ బాలకృష్ణ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్‌తో కలిసి కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు. అధ్యక్షులు పెతకంశెట్టి శ్రీనివాసరావు, దూలం ప్రసాద్, మళ్ల గణేష్, మద్దాల భీమేష్, బొడ్డేడ గిరీష్, అయ్యప్ప, శరగడం శంకర్రావు, బొడ్డేడ అశోక్, అనకాపల్లి చందు పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

ప్రజాశక్తి-సీతమ్మధార : యాసిన్ హజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యాన అక్కయ్యపాలెం షాదీఖానా కల్యాణ మండపంలో హజ్ యాత్రికులకు ట్రైనింగ్, వాక్సినేషన్ క్యాంపును నిర్వహించారు. ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు హజ్ యాత్రికులకు కిట్లు పంపిణీ చేశారు. గన్నవరం నుంచి హజ్ కు వెళ్తున్న 1814 మంది హాజీలకు రూ.80 వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేసిన సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.రెహ్మాన్, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజం, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి హెచ్.ఐ.ఫారుఖీ, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, కార్పొరేటర్లు బర్కత్ అలి, ఇమ్రాన్, కో-ఆప్షన్ సభ్యులు షరీఫ్, 53వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, రహమతుల్లా బేగ్, ఎమ్‌డి అబీబ్, షేక్ బాబ్జి పాల్గొన్నారు.

శాఖాపరమైన చర్యలకు వినతి

ప్రజాశక్తి-సీతమ్మధార : రైల్వే డాక్టర్ విజయ్‌కుమార్ ఇంటిపై దాడి చేసిన డాక్టర్లు కాశిపతి, లక్ష్మణరావు, రమేష్‌బాబుపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, విధుల్లో ఉండే బాధితునికి రక్షణ కల్పించాలని కోరుతూ రైల్వే డివిజనల్ ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి తిరుమల జ్యోతికి విదసం ఐక్యవేదిక ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు మాట్లాడుతూ, గత నెలలో అట్రాసిటీ కేసులో అరెస్టయి స్టేషన్ బెయిల్‌పై ఉన్న రైల్వే డాక్టర్లు వైఖరిలో ఏమాత్రం పశ్చాత్తాపం లేదన్నారు. వీరి కుల వేధింపులకు తట్టుకోలేక డాక్టర్ విజయ్‌కుమార్‌గుండె నొప్పికి గురై ఆసుపత్రిలో చేరారన్నారు. అధికార దుర్వినియోగంతో సాక్షులను బెదిరించి, మహిళా సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించిన డాక్టర్ కాశిపతిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సోడదాసి సుధాకర్, కోల హరిబాబు, కొల్లాబత్తుల ప్రసాదరావు, తొత్తపూడి శ్రీనివాస్, కస్తూరి వెంకటరావు, బంటు కృష్ణారావు, కె.సాధూరావు, జిసిహెచ్ అప్పలరాజు, పి.రాజు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి-నక్కపల్లి:రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రత్యేక అధికారిణి రమామణి సూచించారు. శనివారం ఆమె మండలంలో పర్యటించారు. స్థానిక సిహెచ్‌సిని సందర్శించారు. రోగులతో మాట్లాడారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ జనార్దన్‌తో వైద్య సేవలపై మాట్లాడారు. అనంతరం ఆమె నక్కపల్లిలో జగనన్న కాలనీ సందర్శించారు. గృహ నిర్మాణాలను పరిశీలించారు. వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసారు. నక్కపల్లిలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.తహసీల్దార్ కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం పై మండల స్థాయి అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, తహసీల్దార్ నీరజ, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ పాల్గొన్నారు.


వైద్యులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారిణి

మాట్లాడుతున్న ప్రత్యేక అదికారి

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

ప్రజాశక్తి -కోటవురట్ల:గ్రామీణ ప్రాంతాల్లో వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ సూచించారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా పారిశుధ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిబ్బంది సచివాలయాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సకాలంలో బిల్లులు అందజేయాలని సూచించారు. ఉపాధి కూలీలకు అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్ కరుణ, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ జగదీశ్వరరావు, ఏపీవో గంగునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

వాలంటీర్లకు సన్మానం

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:వాలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికమని ఎమ్మెల్యే గొల్లబాబూరావు కొనియాడారు. రాయవరంలో శనివారం జరిగిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వాలంటీరు వ్యవస్థ పని చేస్తుందన్నారు. అవినీతి రహిత పాలన, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడంలో వాలంటీర్లు కీలకంగా పని చేస్తున్నారన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అవార్డులను అందచేస్తుందన్నారు. అవార్డులు పొందిన వాలంటీర్లను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూపతి అప్పారావు, ఎంపిపి కోన లోవలక్ష్మి, జెడ్పిటిసి కాకర దేవి, మాజీ ఎంపిపి బొలిశెట్టి శారదాకుమారి, ఎంపిటిసి బొలిశెట్టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

త్రీడీ మోడల్‌లో సింహాచలం

అద్భుతంగా విద్యార్థిని రూపకల్పన

త్రీడీ నమూనాలో రూపొందించిన సింహాచలం

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:విశాఖ గీతం కాలేజీలో ఆర్కిటెక్చర్ మూడవ సంవత్సరం చదువుతున్న మండలానికి చెందిన విద్యార్థిని సింహాచలం దేవస్థానంను త్రీడి విధానంలో అద్భుతంగా తీర్చిదిద్దింది. విద్యార్థిని, తల్లిదండ్రులు స్థానిక విలేఖరులతో మాట్లాడారు. దార్లపూడి గ్రామానికి చెందిన పోలిశెట్టి సుబ్బారావు, శ్యామల దంపతుల కుమార్తె చంద్రశ్యామల గీతం యూనివర్సిటీలో ఆర్కిటెక్చర్ మూడవ సంవత్సరం చదువుతుంది. ఆ అమ్మాయి తనలోని ప్రతిభతో వరహాలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆలయ నమూనాను త్రీడి మోడల్‌లో అద్భుతంగా సృష్టించింది.ఆరు అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పుతో 32 రోజులు కష్టపడి చేసిన ఆలయ నమూనా చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఆ విద్యార్థిని ప్రతిభను గ్రామస్థులు తోటి విద్యార్థులు కొనియాడుతున్నారు.

24న ఆర్‌ఎంపి, పిఎంపిల సమావేశం

ప్రజాశక్తి-గొలుగొండ:పట్టణంలోని ఉమానారాయణ మీటింగ్ హాల్లో ఈనెల 24న ఉదయం 10గంటలకు గ్రామీణ ఆర్‌ఎంపీ, పీఎంపీల సంఘం సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలని గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం (బీహెచ్ఎంపీఏ) విశాఖ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బొప్పన లక్ష్మణరావు కోరారు. శనివారం గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో మాట్లాడుతూ, గ్రామీణ ఆర్ఎంపీ, పీఎంపీలు సమావేశంలో ప్రముఖ వైద్యులు మల్లిఖార్జునరావు, వందన తదితర్లు చంటిపిల్లలు, నవజాత శిశువుల వ్యాధులు, స్త్రీలకు వచ్చే గర్భ సుఖవ్యాధులు తదితర వాటిపై అవగాహన కల్పిస్తారన్నారు.

నిధులు విడుదల చేయాలి

తెలుగు యువత మండల అధ్యక్షులు తిరుమలరావు

ప్రజాశక్తి-కోటవురట్ల: అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిధులకు సీఎం బటన్ నొక్కి విడుదల చేయాలని తెలుగు యువత మండల అధ్యక్షులు తిరుమలరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ, ఏళ్ల తరబడి అసంపూర్తిగా దర్శనమిస్తున్న జల్లూరు, పందూరు వంతెనల నిర్మాణాలతో పాటు గిరిజన గ్రామాలైన కోదండరామపురం, తడపర్తి రోడ్డు నిర్మాణాలకు నిధులను ముఖ్యమంత్రి బటన్ నొక్కి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా వదిలేసిన వంటి వంతెనల కారణంగా మండల, డివిజన్ వ్యాప్తంగా ప్రయాణికులు, ప్రధానంగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.గిరిజన గ్రామాలైన కోదండరామపురం, తడపర్తి రోడ్డు నిర్మాణాల పనులు పూర్తి చేయాలని, తక్షణమే వీటి నిర్మాణాలకు నిధులు విడుదల చేసి పూర్తి చేయాలని తెలిపారు.

సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు

ప్రజాశక్తి-కోటవురట్ల:ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని సద్వినియోగించుకోవాలని మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ జీవీ లక్ష్మి సూచించారు. శనివారం ఆమె మండలంలో ఎండపల్లి, బోడపాలెం, టి.జగ్గంపేట, కోటవురట్ల గ్రామాలకు ఇటీవల సరఫరా చేసిన డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్ పరికరాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఐదు ఎకరాల లోపు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో, ఐదు ఎకరాల పైబడిన వారికి 50శాతం రాయితీతో రైతులకు అందజేస్తామన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 832 హెక్టార్లలో రైతులకు ఈ సౌకర్యం కల్పించాలని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్‌తో కూలీల సమస్య, కలుపు నివారణ, ఎరువుల ఖర్చు తగ్గించుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఐఒ సత్యవేణి పాల్గొన్నారు.

పరికరాలను పరిశీలిస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్

ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

ఆహారపు అలవాట్లపై అవగాహన

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండలంలోని సర్వసిద్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎలమంచిలి సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.లావణ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పైడి రాజు, ఆరోగ్య విస్తరణ అధికారులు తంటపరెడ్డి నాగేశ్వరరావు, బిసత్యనారాయణ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. మెడికల్ ఆఫీసర్ ఎస్ఎస్‌వి శక్తి ప్రియ మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చునన్నారు.ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వి పైడిరాజు మాట్లాడుతూ,ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అందరూ కలిసి ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా ఇంఛార్జి నోడల్ ఆఫీసర్ పి ఎస్ వి ఎస్ ప్రసాద్, పి హెచ్ ఎన్ ఎం రత్న సఖి, హెల్త్ విజిటర్ సిహెచ్ రవణ, ప్రేమ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వై.అనుష పాల్గొన్నారు.

కొనసాగిన వేసవి విజ్ఞాన శిబిరాలు

నక్కపల్లిలో పుస్తకాలు చదువువుతున్న చిన్నారులు

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు శాఖా గ్రంథాలయంలో వేసవి శిబిరంలో భాగంగా శనివారం గ్రంథాలయ అధికారి కె.జనార్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కథలు పోటీలు నిర్వహించారు. రిసోర్స్ పర్సన్, వెటర్నరి అసిస్టెంట్ జోగేశ్వరరావు విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించారు. విద్యార్థులు ప్రతిరోజు పుస్తక పఠనం చేసే అలవాటును అలవర్చు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీల ఛైర్మన్ ఎ.అప్పలరాజు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ : స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సందర్భంగా శనివారం విద్యార్థులకు బుక్ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, తెలుగు సామెతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, గ్రంథాలయ అధికారి రాజబాబులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్: వేసవి విజ్ఞాన శిబిరాలలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం కళాశాల అధ్యాపకులు ఎస్ ప్రసాద్ విద్యార్థులకు పుస్తక పఠనం, వ్యక్తిత్వ వికాసంపై పలు సూచనలు అందించారు. ఉపాధ్యాయుని ఆశాదేవి జనరల్ నాలెడ్జ్‌పై అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారి ఎల్వి రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకోటి దుర్గాప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు పెంటకోట తులసిరావు పాల్గొన్నారు.

ములగాడ : మల్కాపురం శాఖా గ్రంథాలయంలో శనివారం వేసవి శిక్షణ శిబిర కార్యక్రమంలో భాగంగా "భారతదేశ అభివృద్ధికి అంబేద్కర్ చేసిన సేవలు" అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా కె.సత్తిరాజు, బి.సత్యానందం, అలేఖ్య వ్యవహరించారు. అనంతరం 10 సంవత్సరాలు పైబడిన వారికి నృత్యంలో అలేఖ్య శిక్షణ ఇచ్చారు. 10 సంవత్సరాలలోపు బాలలకు వై.అనసూయా దేవి ఆటలను నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. మొత్తం కార్యక్రమాలను గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ సమన్వయ పరిచారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సింహాచలం : సింహాచలం గ్రంథాలయంలో రామాయణ పాత్రల విశిష్టతలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిబి.రాజేంద్రప్రసాద్, భాను, గ్రంథాలయాధికారి నరసింహం, ఎల్లమ్మ పాల్గొన్నారు.

గొలుగొండలో..

యూకో బ్యాంక్ బ్రాంచి ప్రారంభం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రాష్ట్రంలో యూకో బ్యాంక్ 45వ శాఖను సంస్థ ఎమ్‌డి శంకర్ ప్రసాద్ శనివారం ఉదయం ఎంవిపి.కాలనీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ ఖాతాదారులకు బ్యాంకు సేవలను మరింత చేరువచేసే ఉద్దేశంతో విశాఖ నగరంలో ఎంవిపి కాలనీ బ్రాంచ్‌ను ప్రారంభించామని, ఇది తెలుగు రాష్ట్రాలలో 86వ బ్రాంచ్ అని ఆయన తెలిపారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ. 1862 కోట్ల లాభాలతో బ్యాంకు ఖాతాదారులకు సేవలు అందించిందని చెప్పారు. ఎంవిపి శాఖలో అన్ని రకాల బ్యాంకింగ్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హోమ్ లోన్ రంగంలో అతి తక్కువ వడ్డీ రేటు 8.45 శాతంతో తమ బ్యాంకు ముందజలో ఉందని, ప్రజలంతా దీనిని వినియోగించుకోవాలని కోరారు. లైఫ్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్స్ వంటి సదుపాయాలు తమ బ్యాంకులో అందుబాటులో ఉన్నాయని అన్నారు.

ప్రారంభిస్తున్న ఎండి శంకర్‌ప్రసాద్

అనంతరం బ్యాంక్ జోనల్ మేనేజర్ ఎన్.శ్రీకాంత్ మాట్లాడుతూ ఖాతాదారులకు మరింత మరింత చేరువ అయ్యేందుకు యూకో ఎం బ్యాంకింగ్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని, ఈ మొబైల్ బ్యాంకింగ్ యాప్‌కు ప్లే స్టోర్‌లో 4.5 ర్యాంకింగ్ లభించిందని తెలిపారు. తమకున్న శాఖల్లో 62 శాతం శాఖలు సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంవిపి.కాలనీ బ్రాంచ్ మేనేజర్ పి.దేవి, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం హుండీల లెక్కింపు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : బురుజుపేటలో ప్రసిద్ధి చెందిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం హుండీలను శనివారం లెక్కించారు. మార్చి 31 నుంచి మే 20 వరకు 50 రోజులకుగాను హుండీలను లెక్కించగా రూ.36,74,527 నగదు, 73.200 గ్రాముల బంగారం, కిలో 220 గ్రాముల వెండి, విదేశీ కరెన్సీ వచ్చింది. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉపకమిషనర్, కార్యనిర్వహణాధికారి కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు బోదిలపాటి సత్యరూపవాణి, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు వి. రాంబాబు, కె.తిరుమలేశ్వరరావు, ఆంజనేయస్వామి, దేవస్థానం ఇఒఎ జగన్నాధరావు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను జిల్లా రెవెన్యూ ఉద్యోగులు శనివారం ఘనంగా సన్మానించారు. అక్కయ్యపాలెంలోని విశాఖ అర్బన్ భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన 'నిరామయ ఆరోగ్య బీమా' కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఉద్యోగులంతా అక్కడ ఆయన్ని కలిశారు. కలెక్టర్ సంజీవని నిధి – డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్‌ను ఉద్యోగులను భాగస్వాములను చేసి ఏర్పాటు చేయడం, ఆ నిధికి చేరిన డబ్బును మంచి కార్యక్రమాలకు వినియోగించడం, దీనివల్ల పరోక్షంగా ఆ గొప్పతనం ఉద్యోగులకు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ త్రినాథ్, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్మ, సెక్రటరీ సిహెచ్.రమేష్, ఇసి మెంబర్స్ సుధాకర్, మహేష్, కలెక్టరేట్ ఎఒ ఈశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేసవి అలవెన్సు ఇవ్వాలి

నినాదాలు చేస్తున్నస్తున్న సత్యనారాయణ, కూలీలు

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలో పిట్లపాలెం, రేవుపోలవరం, పెద్దఉప్పలం గ్రామాలలో ఉపాధి హామీ పనులను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మట్లాడుతూ, వ్యవసాయ పనులు లేని సమయంలో రైతు కూలీలకు ఉపాధి హామీ చట్టం ఎంతగానో ఆర్థికంగా కాపాడుతుందన్నారు. ఎండా కాలంలో ఏ పనులు దొరకక వ్యవసాయ కూలీలు మొదలు కొని డిగ్రీ చదువుకున్న యువతీ, యువకుల ఉపాధి పనులకు వెళ తున్నారన్నారు.ఇటువంటి చట్టానికి మరింతగా నిధులు పెంచి అమలు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని ఎత్తివేసి కూలీలు పొట్ట కొట్టాలని చూస్తుందన్నారు. ఒక్క సారే ఈ చట్టాన్ని రద్దు చేస్తే కూలీలు తిరగబడతారనే భయంతో అనేక షరతులు పెడుతుందన్నారు. ఒక పూటకు బదులు రెండు పూటలూ పని చేయాలని ఒత్తిడి చేస్తున్నారని, సమ్మర్ అలవన్స్ రద్దు చేశారన్నారు. ఆన్లైన్ మస్తర్లు పెట్టి పేదలను ఇబ్బంది పెడుతున్నారని, పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని క్రమంగా నిర్వీర్యం చేయాలని కేంద్రం చూస్తోందని విమర్శించారు.కూలీలకు కేటాయించిన నిధులను సిమెంట్ రోడ్లకు, సచివాలయాల భవనాలకు మెటీరియల్ చార్జీలు పేరు చెప్పి రాష్ట్ర ప్రభుత్వ వాడుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిదుల్లో ఎలవెన్స్ లు కలిపి ఇవ్వవలసిన రాష్ట్ర ప్రభుత్వం వాటిలో నిదులను వాడుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నర్సీపట్నంటౌన్: అమలాపురం గ్రామంలో జనం కోసం జనసేన కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర నిర్వహించారు. చెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూలీలు మండుటెండలో పని చేస్తున్నా కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. కూలీల పక్షాన తాము పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేగిశెట్టి శ్రీను, పొలుపర్తి సూరిబాబు, మాకవరపాలెం జనసేన మండల నాయకులు సంతోష్, జన సైనికులు పాల్గొన్నారు.

కూలీల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ప్రజాశక్తి పాయకరావుపేట:ఉపాధి హామీ కూలీలతో కలిసి మండుటెండలో శనివారం ఎమ్మెల్యే గొల్ల బాబూరావు పని చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. తమకు టెంట్లు ఏర్పాటు చేయాలని, మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు.మంచినీళ్ల ఏర్పాటు చేసి, కూలీ పెంచాలని పేర్కొన్నారు. స్పందించిన గొల్ల బాబూరావు పంచాయతీరాజ్ కమిషనర్ తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకుంటే కొంతమంది ప్రతిపక్షాలు వారు విమర్శలు గుప్పిస్తున్నారని వారు ఎంత విమర్శలు చేస్తే జగన్మోహన్ రెడ్డికి అన్ని దీవెనలని మళ్లీ ఈ రాష్ట్రాన్ని ఏలేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో పనులు చేస్తున్న ఎమ్మెల్యే

కోతకు గురవుతున్న ఏటిగట్టు

ప్రజాశక్తి ఎస్. రాయవరం:మండలంలోని పెదఉప్పలం వద్ద వరహానది గట్టు కోతకు గురవుతుంది. ప్రతి ఏటా కురిసే వర్షాలకు వరహానదికి వరద ఉధృతి ఎక్కువగా ఉంటుంది. పెదఉప్పలం రెవెన్యూ పరిధిలోకి వచ్చే సరికి నదిలో మట్టి ఇసుక మేటలు వేయడంతో పాటు నదీ గర్భంలో ఆక్రమణలు జరగడంతో నది దిశ మార్చుకుని పక్కనే వున్న శ్మశానం వైపు గట్టు కోతకు గురవుతుంది. ఇప్పటికే పదిహేను నుండి ఇరవై మీటర్ల మేర గట్టు కోతకు గురైంది. వచ్చే సీజన్‌కు వర్షాలు ప్రారంభమై వరదులు వస్తే మరింత కోతకు గురవుతుందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే గట్టు పటిష్టతకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.
ఈ విషయమై ఇరిగేషన్ శాఖ దార్లపూడి సెక్షన్ ఏ ఈ రవిని సంప్రదించగా, గ్రామసర్పంచ్ రమణ ఈ విషయమై తమను సంప్రదించగా గట్టు పటిష్టతకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఉన్నతాధికారుల అనుమతి రాగానే పని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

ఏటిగట్టు ఇదే ..

పరిశీలిస్తున్న లక్ష్మిపతి

ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -ఎస్.రాయవరం:మండలంలో గుడి వాడ గ్రామ పంచాయతీలో శనివారం డిపిడిఆర్‌డి ఏబి లక్ష్మీపతి అకస్మికంగా పర్యటించారు. గుడివాడలో ఉన్న సచివాలయాలు, అంగన్వాడి సెంటర్, జగనన్న ఇళ్ల స్థలాలను, రైతు భరోసా కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. అనంతరం అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి సత్యనారాయణ, గుడివాడ సర్పంచ్ దూరి శీనుబాబు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు రూ.20 లక్షల రుణాలు

ప్రజాశక్తి - బుచ్చయ్య పేట: డ్వాక్రా సంఘాల బలోపేతానికి 20 లక్షల రూపాయల వరకు రుణాలు అందజేస్తామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ పంకజ్ కుమార్ అన్నారు. మండలంలో గల సీతయ్యపేటలో బ్యాంకు పరిధిలో గల డ్వాక్రా సంఘాల సభ్యులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ బ్యాంకు ద్వారా విద్యార్థులకు ఎడ్యుకేషన్ లోన్లు, నిరుద్యోగులకు డైరీ యూనిట్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఖాతాదారుల కు భీమా సౌకర్యాలను పి ఎం జె జె బి వై, పి ఎం ఎస్ బి వై బీమా సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మేనేజర్ కొండలరావు, శ్రీనివాసమూర్తి,దివాస్ రంజాన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ పంకజ్ కుమార్

ఫిర్యాదులు పరిశీలిస్తున్న అదికారులు

సమస్యల పరిష్కారమే ధ్యేయం

ప్రజాశక్తి -కోటవురట్ల: వివిధ సమస్యలపై స్పందనలో చేసుకున్న ఫిర్యాదులను తహసిల్దార్ కార్యాలయంలో శనివారం మండల ప్రత్యేక అధికారి అరుణశ్రీ, తహసిల్దార్ జానకమ్మ, ఎంపీడీవో చంద్రశేఖర్, స్థానిక ఎస్సై నారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారుల సమస్యను అడిగి తెలుసుకున్నారు. జల్లూరు గ్రామంలో సర్వే సమస్యపై చేసిన ఫిర్యాదును రెవెన్యూ అధికారులు పరిష్కరించగా, అన్నవరం గ్రామంలో ఇంటి వివాదం పై ఇరువురు అన్నదమ్ములు చేసుకున్న ఫిర్యాదును పరిశీలించారు. ఆ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి ప్రేమ్ సాగర్, మండల సర్వేయర్ వరప్రసాద్ పాల్గొన్నారు.

భూముల రీ సర్వే వేగవంతం

ప్రజాశక్తి-పాడేరు టౌన్: భూ హక్కు పత్రాలు పంపిణీకి భూముల రీ సర్వే వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ తహశీల్దారులు, మండల సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లతో భూముల రీసర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముసాయిదా భూముల రిజిష్టరు పూర్తి చేసి 13 నోటిఫికేషన్ జారీ చేయలని సూచించారు. రీ సర్వే, వెక్టరైజేషన్, డేటా ఎంట్రీ ప్రక్రియలకు లక్ష్యాలు నిర్దేశించుకుని ఆ దిశగా పనులు గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేసారు. జిల్లా వ్యాప్తంగా 2676 గ్రామాలకు సర్వే చేయడానికి లక్ష్యాలను నిర్దేశించగా ఇప్పటి వరకు 637 గ్రామాలలో 2 లక్షల 56 వేల 488 ఎకరాల భూములను సర్వే పూర్తి చేసారని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వే వేగంగా పూర్తి చేసి గ్రామ సర్వేయర్లు డేటా ఎంట్రీ, విఆర్ఒలు డేటా ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూముల క్లాసిఫికేషన్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మ్యుటేషన్ ప్రక్రియలు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు, సర్వే ఇన్స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, 11 మండలాల తహశీల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.